

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
# వార్త

## వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా అబ్దుల్ అజీజ్



**నెల్లూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త- వైద్యం** మాజీ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్‌ని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నియమించారు. అబ్దుల్ అజీజ్ గతంలో తెలుగుదేశం పార్టీ నుంచి నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జీగా పని చేశారు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు 2019లో వైసీపీ పక్షాన ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడిన ప్రస్తుత తెలుగుదేశం పార్టీ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని ఢీకొని పార్టీని నిలబెట్టాడు. నిత్యం టీడీపీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ తగిన గుర్తింపును పార్టీకి తీసుకొచ్చాడు. టీడీపీలో మంత్రి పొంగూరు నారాయణ కొనసాగారు. ప్రస్తుతం తిరిగి టీడీపీ అధికారంలోకి రావడంతో మైనార్టీనేత అబ్దుల్‌అజీజకు ఎమ్మెల్సీ పదవి ఇస్తారని ఆయనతో పాటు నాయకులు, కార్యకర్తలు ఆశించారు. మారిన కూటమి ప్రభుత్వ సమీకరణాల నేపథ్యంలో ఆయనకు వక్ఫ్ బోర్డు చైర్మన్ పదవిని ఇచ్చారు. మైనార్టీలకు చెందిన ఆస్తులు రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల కబ్జాకి గురయ్యాయి. రాజకీయ నాయకుల కంబంధ హస్తాల్లో వక్ఫ్ బోర్డు ఆస్తులు నలుగుతున్నాయి. ఇలాంటి తరుణంలో పదవిని అందుకున్న అజీజ్‌పై మైనార్టీలు ఎన్నో ఆశలు పెంచుకుని ఆ ఆస్తులను కాపాడాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు లోకేష్‌లు తనను గుర్తించి ఈ చైర్మన్ పదవిని ఇచ్చినందుకు వారికి రుణపడి ఉంటానన్నారు. ఈ బాధ్యతను తనపై పెట్టినందుకు ఆ బాధ్యతకు తాను వన్నె తీసుకొస్తానని పార్టీ కోసం కష్టపడి పని చేస్తానన్నారు. అజీజ్‌కి పదవి వరించిన తరుణంలో ఆయన నివాసం వద్ద రాజకీయ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున చేరుకుని ఆయనకి పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయనను ముస్లిం మైనార్టీ నాయకులు బార్కాస్ సెంటర్ నుండి జెండా వీధిలో ఉన్న షాదీ మంజల్ స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్ వరకు బండిపై ఊరేగింపుగా భారీ ర్యాలీ నిర్వహించారు. హరినాధపురం లో ఉన్న ఆయన నివాసం వద్ద నుంచి వారణాసించాలతో భాజాభజంత్రీలతో ఊరేగింపుగా ఈ ర్యాలీ సాగింది. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కేంద్ర కార్యాలయంలో ప్రజాదర్బార్‌లో పాల్గొన్న బీద



**నెల్లూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త- వైద్యం** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు ఆదేశాల మేరకు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ శాసనమండలి సభ్యులు అశోక్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి, టీడీపీ అంగన్‌వాడీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీతలు పాలనఒగన్నారు. ఈ సందర్భంగా వారు పలు సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించి తక్కిన వినతులు పరిష్కారం కోసం సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

## వరద బాధితుల సహాయార్ధం వాకర్స్ అసోసియేషన్స్ దాతృత్వం



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త** విజయవాడలోని వరద బాధితుల సహాయార్ధం నెల్లూరు నగరంలోని పలు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తమ దాతృత్వం చాటుకున్నారు. సిఎం సహాయ నిధికి రూ. 2,42,200 చెక్కుల ను జాయింట్ కలెక్టర్ కె. కా ర్తీక్‌కు అందించారు. మంగళ వారం ఉదయం జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో విఆర్‌సి వాకర్స్ అసోసియే షన్ వారు రూ. లక్ష ఆర్ఎస్ఆర్ వాకర్స్ అసోసియేషన్ రూ. 75 వేలు, ఎస్‌పిఎస్ఆర్ జడ్పి వాకర్స్ అసోసియేషన్ రూ. 50 వేలు, మై వాకర్స్ అసోసియేషన్ రూ. 12,200ల చెక్కులను విడివిడిగా జేసికి అందజేసారు. ఈ సందర్భంగా వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకొచ్చిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులను జాయింట్ కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు నళినీమోహన్, సుధాకర్ రెడ్డి, సుబ్రమణ్యం, బలరామయ్య నాయుడు, సుబ్బారెడ్డి, శ్రీనివాసు లు రెడ్డి, రాఘవరెడ్డి, మెట్టు సుధాకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, సుజన, చెంచయ్య, పర్వీన్, దేవరాల సుబ్రమణ్య యాదవ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో గ్రీవెన్స్‌డేలో పాల్గొన్న మాలేపాటి



**కావలి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌డే అర్జీలు స్వీకరించే కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కావలి నియోజకవర్గ టిడిపి మాజీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పాల్గొన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రతో పాటు మాలేపాటి గ్రీవెన్స్‌డే అర్జీలు స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్నారు. టిడిపి పార్టీ అగ్రనేతలు పలు అర్జీలను స్వీకరించారు.

## చంద్రశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా వైసిపి అధ్యక్షుడిగా ఎమ్మెల్సీగా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని ఇటీవల వైసిపి రాష్ట్ర అధ్యక్షుడు మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి నెల్లూరు సిటీ ఇన్చార్జి బాధ్యతలు అప్పగించిన నేపథ్యంలో ఆయనకు శుభాకంక్షలు తెలిపేందుకు పెద్ద సంఖ్యలో జిల్లా వైసిపి నాయకులు విచ్చేస్తున్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సిపి మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుసేని, రాష్ట్ర మైనారిటీ సెల్ సెక్రెటరీ అలీ ఇతర మైనారిటీ ముఖ్య నేతలు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. నగర నియోజకవర్గంలో మళ్లీ వైసిపి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కలిసికట్టుగా పని చేద్దామని వారు తెలిపారు.

## సిట్ విచారణ ద్వారా అన్ని తేటతెల్లమవుతాయి



**కోవూరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త** : తిరుమల తిరుపతి దేవస్థానంకు సంబంధించిన లడ్డు వ్యవహారంలో వస్తున్న వివిధ అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిట్ విచారణకు ఆదేశించారని, దీని ద్వారా అన్ని విషయాలు తేటతెల్లమవుతాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరులో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ 2019-21 రెండు సంవత్సరాలు మాత్రమే తాను టీటీడీ పాలకమండలి బోర్డు సభ్యురాలుగా ఉన్నానని, ఆ సమయంలో తనకు పర్చేజ్ కంపెనీలో సభ్యురాలిగా అవకాశం ఇచ్చారన్నారు. ఈ సమయంలో తాను పర్చేజ్ కమిటీలో సభ్యురాలుగా ఉన్న సమయంలో దేవస్థానానికి సంబంధించి ఎంత ప్రొకేుర్యార్ మెంట్ కావాలి.. అందులో ఎన్ని టెండర్లు వచ్చాయి.. వాటిలో ఎల్-1 ఎవరు అనే విషయాన్ని పరిశీలించి బోర్డు ముందు పెడతాము తప్ప ఇతర విషయాల్లో తమ జోక్యం ఏమీ ఉండదన్నారు. మిగతా మూడు సంవత్సరాల పాటు ఉత్తర భారతదేశ దేవాలయాల కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించానని, ఈ మూడేళ్లలో టీటీడీ బోర్డుతో ఎటువంటి సంబంధం లేదన్నారు. వేమిరెడ్డి దంపతులు స్వతహాగా వెంకటేశ్వర స్వామి భక్తులని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. స్వామివారికి సేవ చేసేందుకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నామే తప్ప ఇతర విషయాల్లో తాము ఎ లాంటి జోక్యం చేసుకోలేదన్నారు. కొంతమంది తెలిసీ తెలియక ఏదో వ్యాఖ్యానాలు చేస్తున్నారని, అటు వంటి వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి గ్రామ సర్పంచ్ వై. విజయ, మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, ఎంపీడీవో శ్రీహరి, లేగుంటపాడు , వేగూరు సర్పంచ్‌లు జెట్టి రాజగోపాల్‌రెడ్డి, అమరావతి, వివిధ పార్టీల నాయ కులు ఇంతా మల్లారెడ్డి, గాదిరాజు అశోక్, జెట్టి మదన్‌మోహన్‌రెడ్డి, పి. వెంకటసుబ్బారావు, జి. చక్రవర్తి, అత్తిపల్లి శివప్రసాద్ రెడ్డి, సుబ్బానాయుడు, వెంకటేశ్వర్లు, వెంకటరమణమ్మ, సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, హరికుమార్‌రెడ్డి, జహంగీర్, మసూద్, జమీర్, వి. రాధాకృష్ణ, విజయసాయిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## బుచ్చి ట్రాన్స్‌కో ఏడిగా సిహెచ్ సతీష్



**బుచ్చి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం ట్రాన్స్‌కో ఏడిగా సిహెచ్ సతీష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఏడిగా పనిచేస్తున్న ఏడి శ్రీనివాసులు బదిలీ కాగా ఆస్థానంలో కోవూరు ఏడిగా పనిచేస్తున్న సతీష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను సిబ్బంది శాలువాలు కప్పి పూలమాలలు వేసి స్వాగతించారు.

# పాలన బాగుందని ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రజలు



**నెల్లూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త -వైద్యం** అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అద్భుతమైన పరిపాలన అందించారని ప్రజలే చెబుతుండటం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. మంగళవారం నగరంలోని 48వ డివిజన్ ఉయ్యాల కాలువ కట్ట తదితర ప్రాంతాల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ డివిజన్‌లో పర్యటించారు. ఈసందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి సంవత్సరానికి రూ. 250 పింఛన్లు లెక్కన పెంచారని, కాని చంద్రబాబు ఇచ్చిన మాటని తప్పకుండా ఒకే సారి వెయ్యి రూపాయలు పెంచడాన్ని పింఛన్ దారులే ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారరు. ఇందులో భాగంగా రూ. 3వేలు పింఛన్‌ను రూ. 4వేలకు పెంచారని, దివ్యాంగులకు ఏకంగా రూ. 6వేలకు పింఛన్ పెంచారన్నారు. చంద్రబాబునాయుడు ఒక విజన్ ఉన్న నాయకు డన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక 1వ తేదీన ఉద్యోగస్తులందరికి జీతాలు ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఏ రోజు జీతాలు పడుతాయో తెలియని పరిస్థితిలో ఉద్యోగులు పని చేశారన్నారు. అది. కారులు హ్యాపీగా ఉంటేనే పరిపాలన సక్రమంగా ఉంటుందని ఆలో చన చేసే ముఖ్యమంత్రి చంద్రబాబు అని చెప్పారు. ముఖ్యంగా ప్రభు త్వ ఖజానా ఖాళీ అయినా, రూ.10 లక్షల కోట్లు అప్పుల్లో ఉన్నా 1వ తేదీనే ఉద్యోగులందరికి జీతాలు, పింఛన్ దారులకు పింఛన్లు పంపిణీ చేసున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని ప్రశంసించారు. అదే విధంగాగత ప్రభుత్వం బకాయిలు పెట్టిన రూ.1674 కోట్ల నిధులను రైతులకు ఇవ్వడం జరిగిందని చెప్పారు. పేదవాడు 5 రూపాయలకే కడుపునిండా భోజనం చేసే అన్న క్యాంటీన్లను మూయించి 2 లక్షలు 25 వేల మంది పేదట నోటికాడ కూడు తీయించిన శాపమే కొట్టి జగన్‌కు 11 సీట్లకే పరిమితమయ్యారని ఎద్దేవ చేశారు. అలాంటి కూటమి ప్రభుత్వం రాగానే పేదలను దృష్టిలో పెట్టుకుని చెప్పిన మాట ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 175 అన్న క్యాంటీన్లను రీఓపెన్ చేశామని తెలియజేశారు. త్వరలోనే ఉయ్యాల కాలువ కట్టకు రెండు పక్కల రివిట్‌మెంట్ ఏర్పాటు చేసి దీనిపై స్లాబ్ కూడా వేయడం జరుగుతుందనిహామీ ఇచ్చారు. ముఖ్యంగా విద్యుత్ వైర్లతో ప్రాబ్లం ఉందని, స్థానికులు చెప్పారని, దానిని కూడా విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడానని, ఇబ్బందికరంగా వైర్లను భూమిలో నుంచి లాగుతామని అధికారులు చెప్పారని త్వరలోనే ఆ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఈ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కమీషనర్‌ను మంత్రి ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సూర్యతేజ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పాత,కొత్తనాయకులు ఐకమత్యంతో బుచ్చి అభివృద్ధికి కృషి చేయండి

### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**బుచ్చి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త** కొత్తగా పార్టీలోకి వచ్చిన మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా, కౌన్సిలర్లు, పాతనాయకులు అందరు కలిసి ఐకమత్యంగా ఉండాలని బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సూచించారు. బుచ్చిరెడ్డిపాళెంలోని 14,17 వార్డులలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అద్భుతమైన పాలన అందిస్తున్నారని ఆమె ప్రశంసించారు. ఇటీవల విజయవాడలో వచ్చిన వరదల సమయంలో ఆయన చేసిన కృషి అనిర్వచనీయమని కొనియాడారు. దీపావళికి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. సూపర్‌సిక్స్‌లో ప్రకటించిన ప్రతి హామిని నెరవేరుస్తు చంద్రబాబునాయుడు ముందుకు వెళుతున్నారని ఆమె కొనియాడారు. అక్టోబర్ 2 నుండి కొత్త పెన్షన్లు కార్యక్రమం కూడా ప్రారంభం కానుందని పెన్షన్లు అర్హులైన వారందరు సచివాలయాలలో ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని అవినీతి రహిత, వివాద రహిత నియోజకర్గంగా తీర్చిదిద్దుతానని చెప్పాను. అలాగే చేస్తానని అన్నారు. ఇసుక, గ్రావిల్, మట్టి తొలకాల విషయం నావద్దకు రావద్దని ఆమె హెచ్చరించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు సమపాళ్ళుగా చేసుకొని ముందుకు వెళుతున్న చంద్రబాబునాయుడుకి మనందరం అండగా నిలవాలని ఆమె కోరారు. అనంతరం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మాట్లాడుతు చంద్రబాబునాయుడు విజన్ గల నాయకుడని ప్రశంసించారు. చంద్రబాబునాయుడు ప్రకటించిన విధంగా వంద రోజులలో మెగా డిఎస్‌సి, అన్నాక్యాంటిన్లు, ల్యాండ్ టైటిలింగ్ రద్దు చేసిన గొప్పనాయకుడు చంద్రబాబునాయుడు అని ఆమె ప్రశంసించారు. అలాగే మన శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి రైతులందరికి తన సొంత నిధులతో విపిఆర్ ట్రస్టు ద్వారా ప్రొక్లేన్లు పెట్టి కాలువలు పూడిక తీయిస్తుందని అన్నారు. క్యాన్సర్ పరీక్షలు నిమిత్తం సొంతంగా బస్సులు ఏర్పాటు చేసి పరీక్షలు చేయించడం ఆమె మంచి మనస్సుకు నిదర్శనమని చెప్పారు. ధర్మదాత వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆశీస్సులతో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సహకారంతో బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం బిజెపినాయకులు కాసా శ్రీనివాసులు మాట్లాడుతు కేంద్రంలో నరేంద్రమోడి, రాష్ట్రంలో చంద్రబాబునాయుడు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రగతి పధంలో నడుస్తుందని అన్నారు. అలాగే కోవూరు నియోజకర్గంలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పధంలో నడుస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని అభిమానులు గజమాలలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేష య్య, జొన్నవాడ దేవస్థానం మాజీ ఛైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఏటూరు శివరామకృష్ణారెడ్డి, జిల్లా రైతు విభాగం అద్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి. బత్తల హరికృష్ణా, విజంల రామానాయుడు, తాళ్ళ నరసింహస్వామి, కౌన్సిలర్లు తాళ్ళ వైష్ణవి, జూగుంట కళ్యాణ్, చీర్ల ప్రసాద్‌యాదవ్, పఠాన్ నస్రీన్, పుట్టా లక్ష్మీ కాంతమ్మ, మోర్ల మురళీ, బండ్ల కొండయ్య, గుబ్బా సురేష్ , గుత్తా శ్రీనివాసులు, దుగ్గిశెట్టి హరినాద్, జొన్నలగడ్డశివయ్య, మైనార్టీనాయకు లు బచ్చాభాయి, షేక్ షబ్బీర్, షేక్ . ఫర్వీనా, కౌన్సిలర్ శ్రీదేవి, యిమ్మడిశెట్టి సుబ్బారావు, దళితనాయకులు ఉసురుపాటి ప్రసాద్, దశరద్, లఘుంతోటి మస్తానయ్య, మినగల్లు నాయకులు సురేష్‌రెడ్డి, సొల్లేటి ప్రభాకర్, కిషోర్, బిజెపినాయకులు రామిశెట్టి కళ్యాణ్, కాసా శ్రీనివాసులు, జనసేన నాయకులు హరికిషోర్‌రెడ్డి, మాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రాజరాజేశ్వరి అమ్మవారి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ



**నెల్లూరు, సెప్టెంబరు24 ప్రభాతవార్త-విద్య** జిల్లా చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో అంగరంగ వైభవంగా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నామని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక అమ్మవారి ఆలయంలో ఉత్సవాల సందర్భంగా వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సమాన్య భక్తులకు పెద్ద పీఠ వేసేలా ఉతసవ కమిటీ, అధికారులు పనిచేయ్యాలన్నారు. వచ్చేనెల 3నుండి 12 వరకు నిర్వహించే ఉత్సవాల్లో బాగంగా వచ్చే బక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయ్యాలని పిలుపునిచ్చారు. అందరూ వారి వారి హోదాలను దేవాలయం వెలుపలే విడిచి సామాన్య భక్తులా అమ్మవారి సేవలో పాల్గొనాలని కోరారు. సామాన్య భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూనే దాతలు వచ్చిన సందర్భాల్లో ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలకాలని సూచించారు. ఉత్సవాల పర్యవేక్షణకు 18 సభ్యులతో కమిటీని ఏర్పాటుచేయటం జరి గిందని, కమిటి చైర్మన్‌గా అలహరి విజయ్‌కుమార్‌ను నియమించటం జరిగిందన్నారు. జిల్లా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అక్టోబరు 11న సాయంత్రం 6 గంటలకు ఆలయం వద్ద 60 అడుగుల రావ ణాసురుని కటౌట్‌ను ఏర్పాటుచేసి సమూహిక రావణాసురి వధను నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఈ ఉత్సవాల్లో ముఖ్యఅతిధులుగా మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను ఆహ్వానియనున్నామని తెలిపారు. అందరూ సమిష్టిగా పనిచేసి ఉత్సవాలను విజయవతం చేయ్యాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉత్సవాల వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. కార్పోరేషన్ కమిషనర్ సూర్యతేజ, డిఎస్పీ శ్రీనివాసులరెడ్డి, ఆలయ ఈఓ జనార్దన్‌రెడ్డి , ఎస్ఈ సంపత్‌కుమార్, ఆర్డీఓ మలోల , సన్నపురెడ్డి పెంచలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నారాయణలో మూర్చకి విజయవంతంగా శస్త్ర చికిత్సలు



**నెల్లూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త-వైద్యం** నారాయణ హాస్పిటల్లో మూర్ఛ వ్యాధికి ప్రత్యేక ఎపీలెప్సీ క్లీనిక్ ఎపిలెప్సీ సర్జరీ యూనిట్‌ను ఏర్పాటు చేసూ గత మూడు సంవత్సరాల్లో 30 కి పైగా శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించామని ఆ ఆసుపత్రి న్యూర్యాలజి విభాగాదిపతి ఎన్ఎస్ సంపత్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సంపత్ కుమార్ మాట్లాడుతూ ఈ సందర్భంగా నారాయణ మూర్ఛ వ్యాధిగ్రస్తులలో ఎన్ని మందులు వాడినా మూర్ఛ నియంత్రణ కాని వారు మూర్ఛ వ్యాధికి శస్త్రచికిత్స ద్వారా నయమవుతుందనే అవగాహన లేక , ఎపీలెప్సీ సర్జరీ ప్రమాదమనే అపో హతో, ఖరీ దైన ఈ శస్త్రచికిత్సలు చేయించుకునే ఆర్థిక స్థోమత లేక సాధారణ జీవితాన్ని గడపలేక మానసికంగా కృంగిపోతుంటారని తెలిపారు. ఈ సమస్యలకు పరిష్కారం ఈ ఏపీలెప్సీ స్పెషల్ క్లీనిక్ ద్వారా పొందవచ్చుని, ఈ క్లీనిక్‌లో న్యూరోఫిజియాలజిస్టు, న్యూరో సైకాలజిస్టు న్యూక్లియర్ మెడిసిన్ కన్సల్టెంట్ కూడా అందుబాటులో ఉండటం వలన మూర్ఛవ్యాధికి గల కారణములను ఖచ్చితంగా నిర్ధారించి ఎపీలెప్సీ సర్జరీ ద్వారా నయం చేసే అవకాశం ఉంటుంద న్నా రు. అనంతరం సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ ఎన్ఏ సాయికిరణ్ మాట్లాడుతూ మూర్ఛ వ్యాధికి శస్త్ర చికిత్స సదుపాయం భారతదేశంలో కొద్ది చోట్ల మాత్రమే అందుబాటులో ఉందని, మూర్ఛ వ్యాధి నిర్ధారణ శస్త్రచికిత్సలకు అవసరమైన అత్యంత అధునాతన పరికరాలు 32 ఛానెల్ వీడియో ఈఈజీ 3 టెస్లా ఎమ్మారై, ఎలక్ట్రో కోటికోగ్రఫీ డెత్‌ప్లెక్ట్రోడ్ రికార్డింగ్ న్యూరోఫిసియోలజికల్ మానిటర్ మెడ్ట్రానిక్ నిమ్ ఎకలిప్స్, హై ఎండ్ ఆపరేటివ్ మైక్రోస్కోప్ (లైకా ఓహెచ్6), న్యూరో నావిగేషన్ సిస్టజిమ్(మెడ్రానిక్ ఎస్ 7) నారాయణ హాస్పిటల్లో అందుబాటులో ఉండటం గర్వకారణమని తెలిపారు. గతంలో 30కి పైగా మూర్ఛ వ్యాధికి శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరిం టెండెంట్ డాక్టర్ బి.హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మూర్ఛ వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేక ఎపీలెప్సీ క్లీనిక్ 26వ తేదీ గురువారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు అందుబాటులో ఉం టుందని, ఈ క్లినిక్లో ఉచిత న్యూరాలజిస్టు కన్సల్టేష న్‌తో పాటు న్యూరాలజిస్టు సూచించిన వారికి ఎమ్మారై, ఈఈజీ పరీక్షలపై 50 శాతం రాయితీ లభిస్తుందని, మూర్ఛ వ్యాధికి శస్త్రచికిత్సలు అవ సరమైన వారికి ఎం ప్లాయిస్‌హెల్త్ స్కీమ్(ఈ హెచ్ ఎస్) లేదా ఎన్టీఆర్ వైద్య సేవా పథకం (ఆరోగ్య శ్రీ) ద్వారా పూర్తిగా ఉచిత వైద్య సేవలు అందజే యడం జరుగు తుం దని, ఈ ఎపీలెప్సీ స్పెసల్ క్లీనిక్ సేవల కొరకు నా రాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో న్యూరాలజి విభాగంలో సంప్రదించవలెనని తెలిపారు. మరింతసమాచారం కొరకు 9640100655 నెంబరును సప్రదించవచ్చన్నారు. అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్. హరీష్, న్యూరాలజిస్టు డాక్టర్‌డీఆర్‌అనూష, నా రాయణహాస్పిటల్ ఏజీఎంఏసీశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

# నేతాజీనగర్ కార్డన్ సర్చ్

**- 50 బైకులు, 6 ఆటోలు స్వాధీనం- అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టే లక్ష్యం**





**కోవూరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త** : జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టే లక్ష్యంగా జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు సామాన్య ప్రజానీకంలో ధైర్యం నింపుతూ పోలీస్ వ్యవస్థ పట్ల వారిలో విశ్వాసం పెంచడానికి కార్డన్ సర్చ్ ఆపరేషన్‌ను మంగళవారం కోవూరు సర్కిల్ పరిధిలోని లక్ష్మీనారాయణ పురం, నేతాజీనగర్‌లో నిర్వహించడం జరిగిందని నెల్లూరు రూరల్ డీఎస్పీ జి. శ్రీనివా సరావు అన్నారు. కోవూరు సర్కిల్ పరిధిలోని లక్ష్మీ నారాయణ పురం, నేతాజీనగర్ మంగళవారం తెల్లవారుజామున జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీఐలు, ఎస్సైలు , పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీలతో కలిపి 150 మందితో ఈ ఆపరేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సరైన పత్రాలులేని 50 బైకులు, 6ఆటోలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రత్యేక కార్యాచరణ ద్వారా జిల్లాలో హింసాత్మక చర్యలు అరికట్టేందుకు ప్రణాళికలు , అతిక్రమించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. ప్రధానంగా ఈ కార్డన్ సర్చ్ ముఖ్య ఉద్దేశం పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం, అనుమానంగా ఉన్న రికార్డులు లేని అన్ని వస్తువులు, వాహనాలు స్వాధీన పరచుకోవడమే అన్నారు. ఆయా ప్రాంతాల్లో 1200 ఇళ్లకు పైగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో నెల్లూరు రూరల్ సబ్ డివిజన్ పరిధిలోని 5మంది సీఐలు, 20 మంది ఎస్సైలు, హెడ్‌కానిస్టేబుళ్లు, పోలీసులు ఉన్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమంపై గ్రామ సభలు



**సైదాపురం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంమ్మలతలువూరు, కలిచేడు గ్రామ పంచాయతీ పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ శాఖాధికారిణి హైమావతి ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ సభలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వ్యవ సాయ శాఖకు సంబందించి అనుబ ంధ శాఖలు పాల్గొని తమతమ శాఖలలో ఉన్న పథకాలపై వివరించారు. వ్యవసాయ శాఖలకు సంబందించిన సీసీఆర్సీ కార్డులు, వ్యవసాయ శాఖ యాంత్రీకరణ, ఈ పంట నమోదు, ఈకేవైసీ, భూసార పరీక్షలు వంటిపై వ్యవసాయశాఖ అధికారి హైమావతి చర్చించారు. అదే విధంగా పశుసంవర్ధక శాఖ గురించి మినీ గోకులాలు, పశువులకు టీకాలు, వివిధ రకాల వ్యాధుల నియంత్రణపై చర్యలపై మండల పశువైద్యశాఖాధికారి బొడ్డు ప్రసాద్ వివరించారు. ఉద్యానశాఖలో సీడ్ నెట్స్, ఫారంఫండ్స్, డ్రిప్ ఇరిగేషన్, పెట్టుబడి సాయం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పలుగోటి పెంచలమ్మ, సర్పంచ్‌లు ఎస్.సురేష్‌బాబు, ఆవుల హరిత, నాయకులు కృష్ణమనాయుడు, విజయశంకర్‌నాయుడు, శంకర్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయం లాభాసాటిపై అవగాహన




**చేజర్ల సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :** రైతులు ఆధునిక సాంకేతిక పద్ధతిలో ఖర్చు తగ్గించుకొని దిగుబడి పెంచుకొని లాభాసాటిగా వ్యవసాయం చేయాలని మండల వ్యవసాయశాఖాధికారి వి.శశిదర్ పేర్కొన్నారు. ఈ సందర్బంగా మండల కేంద్రమైన చేజర్ల , మడపల్లి గ్రామాల రైతు సేవా కేంద్రాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంపై రైతులతో సమావేశం నిర్వహి ంచారు. అనంతరం శశిదర్ మాట్లాడుతు ప్రతి మంగళవారం బుధవారం, వ్యవసాయ శాఖకు అనుబంధ శాఖ అయిన ఉద్యాన వన శాక పశుసంవర్ధశాఖ, రైతు సాధికారత సంస్థ అధికారులు రైతులు వేసిన పంట పొలాలను పరిశీలించి రైతులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రైతులతో పంట పొలాలను పరిశీలంచడం జరుగుతుందని అన్నారు. అలాగే రైతులతో సమావేశం నిర్వహించి ఆధునిక వ్యవసాయం వైపు మళ్ళించే సాంకేతిక పరిజ్ఞానాన్ని అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. చీడపీడల నివారణపై అవగాహన, వ్యవసాయశాఖకు సంబందించి పధకాల గురించి పిఎం కిసాన్ పధకంకి సంబందించి రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి సీనియం నాయకులు మాజీ ఎంపిపి రావి పెంచలరెడ్డి, మండల టిడిపి అద్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి, సొసైటీ అద్యక్షులు బూదళ్ళ వీరరాఘవరెడ్డి, నారాయణారెడ్డి, బిజెపి సీనియర్‌నాయకులు బత్తల కృష్ణయ్య, ఏఇఒ వెంకటేశ్వర్లు, విఎఎలు, రైతులు పాల్గోన్నారు.

## నూకనపల్లిలో ఇంటింటికి భగవద్గీత,సామూహిక కుంకుమార్చన



**కలువాయి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :** మండలంలోని నూకనపల్లి అరుంధతీయవాడ నుండి కలువాయి హిందూ ధర్మ పరిరక్షణ సమితి, సమరసతా సేవా పౌండేషన్‌ల ఆద్వర్య ంలో మంగళవారం ఇంటింటికి భగవ ద్గీత సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సమితి సభ్యులు ఇంటింటికి వెళ్ళి భగవద్గీత పుస్తకాలను అందజేశారు. సాయింత్రం గ్రామ దేవత మాతమ్మ, ఆలయం వద్ద సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటిలో భగవద్గీత గ్రంధం ఉండాలన్నసంకల్పంతో కలువాయి హిందూ ధర్మ పరిరక్షణ సమితి సమరసతాసేవా పౌండేషన్లు పనిచేస్తున్నాయని సభ్యులు తెలిపారు. ఈ సందర్బంగా హైందవ ధర్మం గొప్పతనాన్ని గురించి వివరించారు. భగవద్గీత విశిష్టతను తెలియజేశారు. ఈకార్యక్రమానికి 108 మంది మహిళలు. శ్రీమహాలక్ష్మీదేవి సామూహిక కుంకుమార్చన నిర్వహించగా గ్రామంలో ప్రజలందరు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో సమితి సభ్యులు గ్రామస్తులు పాల్గోన్నారు.

## 30న కొండబిట్రగుంట దేవాలయ భూముల వేలం పాట

**బిట్రగుంట, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి సంబంధించిన మెట్ట/మాగాణి భూముల వేలం పాట ఈ నెల 30వ తేదిన దేవస్థాన నూతన కార్యాలయ భవనం నందు బహిరంగంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ తెలిపారు. 2024 సంవత్సరం నుండి 2027 వరకు మూడు సంవత్సరాలకు గాను వేలం పాటల నిర్వహణ వుంటుందని మిగిలిన వివరాలకు కార్యాలయ పనిదినాలలో ఆసక్తి కల్గిన వారు సంప్రదించవచ్చునని తెలిపారు.

## ఈ నెల 28 వతేది సచివాలయాలలో గృహనిర్మాణాలపై అవగాహన

**చేజర్ల సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని 15 గ్రామ సచివాలయాలలో ప్రధానమంత్రి ఆవాసయోజన, మన ఇల్లు, మనగౌరవం పథకాలకు సంబందించి ఈనెల 28 వ తేది లబ్దిదారులతో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపిడిఒ విజయలలితా పేర్కున్నారు. ఈ సందర్బంగా మండలంలోని గృహ నిర్మాణాలకు సంబందించి పెండింగ్‌లో ఉన్న లబ్దిదారులు, జగనన్న లేవుట్‌కి సంబందించిన లబ్దిదారులు సచివాలయాలలో జరిగే అవగాహన సదస్సులో పాల్గోనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, సచివాలయాల సిబ్బంది, ఇంజరింగ్ అసిస్టెంట్లు పాల్గోని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజా సంక్షేమ పాలన సాగిస్తున్న చంద్రబాబు



**వరికుంటపాడు, సెప్టెంబర్ 24,ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని టిడిపి మండల కన్వీనర్ చంద్రా మధుసూధన్‌రావు అన్నారు .మంగళవారం మండలంలోని పెదిరెడ్డిపల్లి గ్రామంలో వంద రోజుల్లో ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే కార్యక్రమాన్ని యూనిట్ ఇన్‌చార్జీ నాదెండ్ల రాజేంద్ర ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, పనులను గూర్చి వివరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పింఛన్లు ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి అందరికి అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమములోజెడ్పిటిసి సభ్యుడు రావెళ్ల నాగేంద్ర, వైస్ ఎంపిపి దేవనబోయిన మధు, తెలుగుయువత అధ్యక్షుడు ముజ్జే లక్ష్మినారాయణ, టిడిపి నేతలు పోకా మహేష్, అడుసుమల్లి రమేష్, పిచ్చయ్య, గుర్రం శ్రీను, స్కూల్ కమిటీ చైర్మన్ చిన్న నాయబ్ రసూల్, జంపాల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనతపై అవగాహన



**బుచ్చి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని హౌస్‌తోట 2 అంగన్‌వాడీ సెంటర్‌లో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించా రు. ఈ కార్యక్రమం సూపర్ వైజర్ శంకుతల నేతృ త్వంలో నిర్వహించారు .ఈ కార్య క్రమ ంలో అంగన్ వాడీ కార్యకర్తలు తల్లుల కు, గర్భవతులకు ఆమె పలు సూచనలు ఇచ్చా రు. రక్తహీనత లేకుండా గర్భవతులు పౌష్టి హారం తీసుకోవాలని సూచించారు. అలాగే కిషోర బాలికలకు రక్తహీనత గురించి వివరించారు. పౌష్టికాహారం అంటే ఏమిటి దానిని ఏలా తీసుకోవాలి అన్న విషయం వారికి క్షుణంగా వివరించారు. ఆకుకూరలు, పండ్లు, తాజా కూరగాయాలు తీసుకోవాలని, అలాగే పాలు, గుడ్లు కూడా బాగా తీసుకోవాలని చెప్పారు. వీటిన్నింటితోపాటు వ్యక్తిగత శుభ్రత గురించి కూడా వివరించారు. అలాగే గర్భవతులు ప్రభుత్వ వైద్యశాలలోనే కాన్పులు చేయించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంఎస్‌కె శారదా, ఎఎన్‌ఎం భాను, ఎడబ్లూడబ్ల్యూ వర్కర్లు జి.వనజ, పి రాజేశ్వరీ, వై.వరలక్ష్మీ, ఆశావర్కర్లు పుష్పా, ఫాతిమా, శ్రీదేవి పాల్గోన్నారు.

## మూడు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం



**గుడ్లూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** మండలంలోని మన్నేరు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను నర్సాపురం చెక్ పోస్టు దగ్గర గుడ్లూరు ఎస్సై వి.వెంకటరావు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేశారు.

## భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వారిని కఠినంగా శిక్షించాలి-లడ్డు కల్తీ అశంలో మాజీ సిఎం జగన్ దిష్టిబొమ్మ దగ్గం




**నెల్లూరు, సెప్టెంబరు24 ప్రభాత వార్త-విద్య :** ప్రపంచ వ్యాప్తంగా భక్తుల ఆరాద్య దైవమైన శ్రీ వెంకటేశుని ప్రీతి పాత్రమైన లడ్డును కల్తీ చేసి కోట్ల మంది భకుతల మనోభావాలను దెబ్బతీసిన వారిని కఠినంగా శిక్షించాలని జనసేన నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని స్దానిక గాంధీబోమ్మ సెంటర్‌లో స్వామి వారి ప్రసాదాన్ని అపవిత్రం చేయటాన్ని నిరశిస్తూ ధర్నాందోళణ కార ్యక్రమాని నిర్వహించారు. అనంతరం మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దిష్టి బొమ్మను దగ్దం చేశారు. ఈ సందర్భంగా జనసేన కోర్ కమిటి సభ్యులు నూనె మల్లిఖార్జునయాదవ్ మాట్లాడుతు తమ పార్టీ అధినేత, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ చేపట్టిన పశ్చాతాపదీక్షకు మద్దతుగా తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్ సారద్యంలో దిష్టిబోమ్మ దగ్ధం కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగిందన్నారు. తిరుమల తిరుపతి దేవస్దానం పాలక మండలి చైర్మన్ ్లగా విధులు నిర్వహించిన వైపి సుబా ్బరెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డిలను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేశారు. ఇప్పటికే ఏర్పాటుచేసి సిట్ బృందం వేగంగా విచారించి దోషులను శిక్షించాలన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తించిన వారికి కఠినశిక్షలు వేయ్యాలని, ఇలా చేస్తే భవిష్యత్‌లో వేరొకరు ఇటువంటి చర్యలకు పాల్పడకుండా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యర్రకమంలో జనసేన కోర్ కమిటి సభ్యులు గునుకుల కిషోర్, మంచికంటి శా ్యమ్, నాయకులు కృష్ణారెడ్డి, నందిని, మహేష్ శర్మ, ప్రసన్న, సుధామాధవ్, మార్కెట్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహానుభావుడు ఎన్టీఆర్ మన దైవం పాదాభివందనం చేసిన మాలేపాటి



**కావలి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఎన్టీఆర్ విగ్రహానికి పాదాభివందనం చేశారు. ఆ మహానుభావుడే మన దైవమని తెలిపారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద మాజీ ఆప్కాబ్ చైర్మన్ కొండూరు పాల్‌శెట్టి, ఆయన మిత్ర బృందం, నెల్లూరు జిల్లాలోని టిడిపి పార్టీ సీనియర్ మత్స్యకార నేతలతో మాలేపాటి సుదీర్ఘంగా చర్చించారు. కావలి నియోజకవర్గ రాజకీయాలపై వారితో మాట్లాడారు.

## వరద బాధితులకు బాసటగా మన్నంగిదిన్నె పాఠశాల విద్యార్థులు




**కావలి రూరల్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** ఇటీవల విజయవాడలో సంభవించిన వరదల కారణంగా అనేక కుటుంబాలు వీధినపడిన ందున బాధితులకు బాసటగా మేము సైతం అంటూ కావలి రూరల్ మండలం మన్నంగి దిన్నె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 5వ తరగతి విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.వి.రత్నం, ఉపాధ్యాయులు జి.వరమ్మ సూచనలతో గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి 8 వేల రూపాయలు విరాళం సేకరించారు. ఆ మొత్తాన్ని డిడి రూపంలో మంగళవారం కావలి మండల విద్యాశాఖాధికారి సి.హెచ్.వెంకట సుబ్బయ్య ద్వారా ఆంధ్రప్రదేశ్ సియం రిలీఫ్ ఫండ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇవో వెంకట సుబ్బయ్య విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన సిఆర్‌పి హేమమాలిని, విరాళాలు అందజేసిన దాతలకు విద్యార్థుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**వరికుంటపాడు, సెప్టెంబర్ 24,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతు యొక్క సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని టిడిపి మండల కన్వీనర్ చంద్రా మధుసూ ధన్‌రావు, జెడ్పిటిసి సభ్యులు రావెళ్ల నాగేంద్ర అన్నారు. మంగళవారం మండలంలోని విరువూరు, పెద్దిరెడ్డిపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి వి.రవికుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రా మధుసూధన్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందన్నారు. విఎఎ లు రైతులందరూ పండించే ప్రతి పంటను ఈ క్రాఫ్ చేసి ,తగిన సలహాలు ,సూచనలు అందించాలని సూచించారు. గత ప్రభుత్వం హయంలో నిజమైన రైతులకు అన్యాయం జరిగిందని ఇప్పుడు ఆ పరిస్థితి రాకుండా ప్రతి రైతుకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహాలు అందాలన్నారు. ఈ కార్యక్రమములో వైస్ ఎంపిపి దేవనబోయిన మధు, తెలుగుయువత అధ్యక్షుడు ముజ్జే లక్ష్మినారాయణ, టిడిపి నేతలు పోకా మహేష్, నాదెండ్ల రాజేంద్ర, మాలెం వెంకటసుబ్బారెడ్డి, శ్రీనివాసులు, తిరుపతిరెడ్డి, హార్టికల్చర్ అధికారిణి జయశ్రీ, మార్క్‌ఫైడ్ అధికారి హజరత్, వెటర్నరి అధికారి నాగరాజు, విఎఎలు శారద, శ్రీకాంత్, ఆదిత్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోటాపోటీగా క్రీడా ఎంపికలు



**వింజమూరు, సెప్టెంబర్24ప్రభాతవార్త:** వింజమూరు బాలుర ఉన్నతపాఠశాలలో ఉదయగిరి నియోజకవర్గస్థాయి క్రీడల ఎంపికల్లో క్రీడాకారులు పోటాపోటీగా క్రీడల్లో పాల్గొంటున్నారు. మంగళవారం పాఠశాలలోని క్రీడా ప్రాంగణంలో చెస్, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు. బాలికల విభాగంలో అండర్ 14,17 నిర్వహించారు. ప్రవేటు, ప్రభుత్వ ఉన్నతపాఠశాలల విద్యార్థులు 300మంది పాల్గొన్నారు. వారికి సూచించిన క్రీడాపోటీల్లో పాల్గొన్నారు. ఎంపిక కాబడిన క్రీడాకారులు జిల్లాస్థాయిలో జరిగే పోటీల్లో ఉదయగిరి నియోజకవర్గం తరపున పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్.ప్రభాకర్‌రెడ్డి , వెలుగోటి కృష్ణ, తిరుపాల్‌రెడ్డి, అంజయ్య, రోశిరెడ్డి ,జమీర్‌బాషా, రమేష్‌రెడ్డి, ప్రసాద్ ,శ్రీనివాసులు, బాబు , పిఇటి మాచర్ల ,రజనీవిలాసిని, సుమలత లు తెలిపారు. స్థానిక ప్రధానోపాధ్యాయులు మాలాకొండయ్య క్రీడాపోటీలను పర్యవేక్షించారు.

## కలిచేడులో స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమం



**సైదాపురం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కలిచేడు గ్రామంలో స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ పలుగోటి పెంచలమ్మ, గ్రామ సర్పంచ్ ఎస్.సురేష్‌బాబు మంగళవారం ప్రతి ఇంటికి వెళ్లి వారి అభిప్రాయాలను సేకరిస్తూ క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యూనిట్ ఇన్‌ఛార్జీ వై.సురేష్‌బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో నూతన ఒరవడితో అధిక లాభాలు



**వింజమూరు, సెప్టెంబర్24ప్రభాతవార్త:** వ్యవసాయ రంగంలో నూతన ఒరవడితో రైతుల్లో చైతన్యాన్ని కల్గిస్తూ అత్యధిక లాభాలు పొందడమే లక్ష్యంగా పొలం పిలుస్తోంది కార్యక్రమం జరుగుతుందని వింజమూరు మండల వ్యవసాయశాఖ అధికారి శివనాగప్రసాద్ తెలిపారు. మంగళవారం వింజమూరులోని రైతుభరోసాకేంద్రం వద్ద పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని టిడిపి మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, సర్పంచ్ సృజన, పట్టణ అధ్యక్షుడు కోదూరు నాగిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, జనసేన నాయకులు బండారు సత్యనారాయణ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి హయాంలో రైతులకు అవగాహనా కార్యక్రమాలతోపాటు అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టేవారన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. ఎఒ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతు సంక్షేమాన్ని కోరుకుంటూ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్ళేలా దిశనిర్దేశం చేసిందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల రైతన్నలకు నూతన సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిస్తూ వారిలో నూతన ఉత్సాహాన్ని కలిగిస్తూ ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు . వారానికి రెండురోజులు మంగళ, బుధవారాల్లో రెండు గ్రామాలను సందర్శించి రైతులు సాగుచేస్తున్న పంటలను పరిశీలించి యాజమాన్య పద్ధతుల గురించి తెలియజేస్తామన్నారు. వ ్యవసాయ, పాడి, మత్స్యపరిశ్రమ, ఇతర అనుబంధ పరిశ్రమలకు అర్హులైనవారికి బ్యాంక్‌ద్వారా రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వ్యవసాయాధికారులు గ్రామస్థాయిలో పరిశీలించి రైతులకు అందుబాటులో ఉంటూ వారు మేలైన పంటలను సాగుచేసేలా అవగాహన కల్పిస్తారన్నారు. ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నాం 2గంటలకు ఒక సచివాలయం, మధ్యాహ్నాం 2నుండి 5గంటలకు మరొక ఆర్‌బికె పరిధిలోని రైతులతో కలసి క్షేత్ర స్థాయిలో పొలాలను పరిశీలిస్తారన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, యన్నం రామచంద్రారెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు మద్దూరు రాజగోపాల్‌రెడ్డి, నాయకులు గూడూరు రామచంద్రారెడ్డి, మంచాల శ్రీనివాసులునాయుడు, షేక్ మహబూబ్‌బాషా, రైతులు పాల్గొన్నారు.

## నేడు వేమిరెడ్డి వింజమూరు రాక

**వింజమూరు, సెప్టెంబర్24ప్రభాతవార్త:** నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి బుధవారం వింజమూరు వస్తారని మండల టిడిపి కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి తెలిపారు. వింజమూరు పంచాయతీ పరిధిలోని విపిఆర్ ఫౌండేషన్ నిధులతో జిబికెఆర్ ఎస్టీకాలనీ, సాతానువారిపాళెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన విపిఆర్ అమృతధార వాటర్‌ప్లాంట్‌ను స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలసి ప్రారంభిస్తారన్నారు. ఉదయం సాతానువారిపాళెం, జిబికెఆర్ ఎస్టీకాలనీలో వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించి, బుక్కాపురంలో జరుగుతున్న ఇదిమంచిప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమానికి టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## తక్కెళ్ళపాడులో వైద్యశిబిరం



**వింజమూరు, సెప్టెంబర్24ప్రభాతవార్త:** వింజమూరు మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఎంఎల్‌హెచ్‌పి శివరాణి, ఎఎన్‌ఎంలు, ఆశవాలంటీర్లు వైద్యశిబిరంలో పాల్గొని సీజనల్ వ్యాధుల దృష్ట్యా విషజ్వరాలు ప్రబలే ప్రమాదం ఉండడం వలన ముందస్తు చర్యల్లో భాగంగా ఈ వైద్యశిబిరం నిర్వహించామని తెలిపారు. బిపి, షుగర్ పరిక్షలు నిర్వహించి జ్వర పీడితులకు మాత్రలు పంపిణీ చేశామన్నారు. వాతావరణంలో మార్పుల వలన దోమలు ఎక్కువై జ్వరాలు వస్తాయని అలాంటి జ్వరాలను నిర్లక్ష్యం చేయకుండా ముందస్తు వైద్య చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెంచలయ్య, మాజీ ఎంపిటిసి సభ్యులు రొడ్డా కొండయ్య, టిడిపి తెలుగుయువత కార్యదర్శి పెద్దయ్య, ఆశకార్యకర్తలు నయోమి, అమ్ములు, రత్నమ్మ , అంగన్‌వాడీ కార్యకర్త చిన్నమ్మ, క్లాప్‌మిత్ర సభ్యులు పుల్లయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టపాసుల గోడౌన్‌ను పరిశీలించిన సిఐ



**వింజమూరు, సెప్టెంబర్24ప్రభాతవార్త:** వింజమూరులోని టపాసుల గోడౌన్‌ను మంగళవారం కలిగిరి సిఐ వెంకటరమణ , స్థానిక ఎస్ఐ వీరప్రతాప్‌లు పరిశీలించారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టపాసుల గోడౌన్‌ను పరిశీలించి అన్ని రకాల అనుమతులు పొందాలని, పరికరాలను పరిశీలించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కావలి నూతన డిఎస్పీ శ్రీధర్‌ను కలిసిన న్యాయవాది ఇర్ల వెంకట రమణయ్య



**కావలి రూరల్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** కావలి నూతన డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పి.శ్రీధర్‌ను మంగళవారం న్యాయవాది ఎపి బిసి అడ్వకేట్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఇర్ల వెంకట రమణయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూడాలని తెలిపారు. నేరనియంత్రణకు కృషి చేసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## వంద రోజుల పాలనలో వందకు పైగా అభివృద్ధి పనులు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు !

**కావలి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వంద రోజుల పాలనలో వందకు పైగా అభివృద్ధి పనులపై దృష్టి పెట్టిన ఈ ప్రభుత్వం 'మన మంచి ప్రభుత్వం' అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. నాయకుల్లా కాకుండా సేవకులుగా పనిచేస్తున్నామన్నారు. మంగళవారం కావలి పట్టణంలోని 13వ వార్డులో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, టిడిపి రాష్ట్ర మహిళ కార్యదర్శి పోతుగంటి అలేఖ్య ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దగుమాటి చేపట్టారు. ఈ వార్డులో ఎమ్మెల్యే దగుమాటిని ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. టిడిపి, బిజెపి, జనసేన నేతలతో ఆయన ఇంటింటికి వెళ్లి వంద రోజుల పాలనపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం అందించే పథకాలను కూడా వివరించారు. అనంతరం ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగుతుందన్నారు. వృద్దులకు, అవ్వాతాతలకు పింఛన్లు ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి 4 వేలు ఇవ్వడం మొదటి నెల 7 వేలు పంపిణీ జరిగిందన్నారు. దివ్యాంగులకు 6 వేలు పెన్షన్ ఇచ్చామన్నారు. ప్రజల ఆస్తుల్ని భక్షించే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌ను రద్దు చేయడం, నిరుద్యోగులకు మెగా డిఎస్సీ ప్రకటించడం, పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటిన్లు ప్రారంభించడం జరిగిందన్నారు. దీపావళి నుండి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చే పథకం చేపడుతున్నట్లు తెలిపారు. సూపర్ సిక్స్ అన్ని పథకాలు త్వరలో అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. సంక్షోభంలో సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. వ్యాపారాలు వదిలి తాను రాజకీయాల్లోకి వచ్చా...వ్యాపారాలు వదిలి తాను రాజకీయాల్లోకి రావడం జరిగిందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. నిరంతరం అందుబాటులో వుంటూ ప్రజా సేవ కొనసాగిస్తానన్నారు. కావలిలో ప్రశాంత వాతావరణం కోసం గంజాయి రహిత కావలి కోసం కృషి చేస్తానన్నారు. నిరంతరం కావలిని కాపు కాస్తానన్నారు. దామవరం ఎయిర్‌పోర్టు, రామాయపట్నం పోర్టు రాకతో నియోజకవర్గంలోని యువతకు 42 వేల ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. మరో భారీ పరిశ్రమ కూడా అతి త్వరలో వస్తుందన్నారు. దీంతో కావలి నియోజకవర్గంలోని యువత అందరికి ఉద్యోగాలు వస్తాయన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి అనేక ప్రణాళికలు రూపొందించామన్నారు. కావలిని కనకపట్నం చేసి తీరుతానన్నారు. దామవరం ఎయిర్‌పోర్టు భూసేకరణ కోసం 96 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. 74 వయసులో కూడా చంద్రబాబునాయుడు ఒక యువకుడులా రాష్ట్ర అభివృద్ధి కోసం పరుగులు తీస్తున్నాడన్నారు. తిరుపతి లడ్డును సైతం అపవిత్రం చేసిన ఘనత గత వైసిపి జగన్‌రెడ్డికే దక్కిందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, టిడిపి కావలి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి నేతలు పోట్లూరి శ్రీనివాసులు, మొగిలి కల్లయ్య, కండ్లగుంట మధుబాబునాయుడు, బిజెపి నేతలు సి.వి.సి.సత్యం, కుట్టుబోయిన బ్రహ్మానందం, మందా కిరణ్, సుందరశెట్టి సుజి, జనసేన పార్టీ నేతలు అళహరి సుధాకర్, పొబ్బా సాయివిఠల్, యం.వి.సిద్దు, సమ్మును వెంకట సుబ్బయ్య, టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇస్కపల్లిలో జరిగే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**అల్లూరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** అల్లూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంగళవారం ఇస్కపల్లిలో జరిగే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు బీద గిరిధర్, మండల టిడిపి నాయకులు కోరారు. ఈ సందర్భంగా బీద గిరిధర్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం వంద రోజులైన సందర్భంగా అల్లూరు మండలంలోని ఇస్కపల్లిలో ఈ నెల 26వ తేది సాయంత్రం జరిగే ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డిలు పాల్గొంటారని తెలిపారు. అదే రోజు ఇస్కపల్లి నుండి రాజుపాళెం వరకు దెబ్బతిన్న తారురోడ్డుకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు పలగాటి శ్రీనివాసులురెడ్డి, బండి శ్రీనివాసులురెడ్డి, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, బిట్రగుంట వెంకట చైతన్య, బిట్రగుంట వెంకటేశ్వర్లరెడ్డి, రామిశెట్టి వెంకట చైతన్య, కలికి శేఖర్‌రెడ్డి, తోట శ్రీహరి, కావలి జగన్మోహన్‌రావు, జనసేన నాయకులు కార్తీక్‌శర్మ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డును అపవిత్రం చేసిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలి ! బిజెపి నేతలు సివిసి సత్యం, బ్రహ్మానందంలు డిమాండ్



**కావలి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** ప్రపంచ వ్యాప్తంగా హిందూ మనోభావాలను దెబ్బతీస్తూ మహా ప్రసాదంగా భావించే తిరుమల లడ్డును అపవిత్రం చేసిన వైసిపి పాలనలోని టిటిడి చైర్మన్లు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లపై కఠిన చర్యలు వెంటనే చేపట్టాలని బిజెపి కావలి నియోజకవర్గ కన్వీనర్ సివిసి సత్యం, బిజెపి పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందంలు డిమాండ్ చేశారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో మంగళవారం బిజెపి నేతలు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడారు. పవిత్రమైన తిరుమల లడ్డులో జంతువుల కళేబరాల ఆయిల్స్ మిక్స్ చేసి హిందువుల మనోభావాలను, శ్రీవారి భక్తుల హృదయాలను గాయపర్చారని దుయ్యబట్టారు. గత వైసిపి జగన్‌రెడ్డి పాలనలో ప్రభుత్వ పెద్దలు, టిటిడి చైర్మన్లు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లపై విజిలెన్స్ విచారణ చేయించి కఠిన చర్యలు గైకొనాలన్నారు. సనాతన ధర్మంలో హిందువులు ముడుపులు కట్టుకుని పిల్లా పాపలతో తిరుమలకు వెళ్లి తలనీలాలు సమర్పించి భక్తిశ్రద్దలతో పూజించే తిరుమలలో కూడా ఇలాంటి సంఘటనలకు పాల్పడటం అత్యంత దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా తిరుమలపై వున్న అన్యమతస్థులను కూడా అక్కడి నుంచి పంపించి వేయాలని డిమాండ్ చేశారు. గత జగన్‌రెడ్డి పాలనలో తిరుమలలో అనేక అన్యమత ప్రచారాలు కూడా చేసి తిరుమల ప్రతిష్టను దిగజార్చారన్నారు. గతంలో హిందువులకు, హిందూ దేవాలయాలకు కూడా రక్షణ లేకుండాపోయిందన్నారు. దేవాలయాలలో విగ్రహాలపై దాడులు,రథాలను దగ్ధం చేయడం లాంటి సంఘటనలు వైసిపి పాలనలో చవిచూశామన్నారు. అలాగే గతంలో కర్ణాటక నుంచి నెయ్యి సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లను మార్చాలంటే జగన్‌రెడ్డికి తెలియకుండా మారుస్తారా అని వారు ప్రశ్నించారు. కమీషన్ల కోసం, వారి స్వలాభం కోసం ఎప్పటి నుంచో సరఫరా చేస్తున్న నందిని కంపెనీకి చెందిన నెయ్యిని ఆపేసి తక్కువ ధరకు వస్తున్న నెయ్యిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా తిరుమల లడ్డులో నాణ్యత కొరవడిందని హిందువులు, భక్తులు భావించారన్నారు. ఎన్ని ఫిర్యాదులు చోటుచేసుకున్నా ఏ రోజు కూడా విచారణ చేయలేదన్నారు. వైసిపి పాలనలో ల్యాండ్ స్కామ్, శాండ్, మైనింగ్ స్కామ్‌తో పాటు ఆఖరికి తిరుమల లడ్డులో కూడా స్కామ్ చేశారని దుయ్యబట్టారు. ప్రపంచ వ్యాప్తంగా భక్తిభావంతో పూజిస్తున్న తిరుమల పవిత్రత కాపాడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఎంతైనా వుందన్నారు. లడ్డు ప్రసాదంలో తప్పు చేసిన వారిని వెంటనే శిక్షించకపోతే మరొకరు ఇలాంటి అవినీతికి పాల్పడతారని హెచ్చరికలు చేశారు. భారతీయ జనతా పార్టీ తిరుమల లడ్డు విషయంలో తేల్చుకుంటామని హెచ్చరికలు చేశారు. ఈ సమావేశంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మందా కిరణ్, ఉపాధ్యక్షుడు సుందరశెట్టి సుజి, సీనియర్ నాయకుడు వెంకటరెడ్డి, యువనేతలు దేవరపల్లి రాకేష్, గుడిపల్లి ప్రసన్న తదితరులు పాల్గొని మాట్లాడారు.

## పేకాట స్థావరంపై రూరల్ పోలీసులు దాడులు



**కావలి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.రాజేశ్వరరావు ఆదేశాల మేరకు కావలి మండలం రుద్రకోట గ్రామంలోని వడ్డిపాళెం పేకాట స్థావరంపై కావలి రూరల్ పోలీసులు మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఐదు మందిని అరెస్ట్ చేసి వారి వద్ద వున్న 4 వేల 300 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో రూరల్ ఎస్ఐలు యం.బాజీబాబు, బాలకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.రాజేశ్వరరావు మాట్లాడుతూ ఎక్కడైనా గ్రామాలలో పేకాట, కోడిపందెలు ఆడుతున్నట్లు, గంజాయి విక్రయాలు సాగిస్తున్నట్లు సమాచారం వుంటే రూరల్ పోలీసులకు తెలియజేయాలని ఆయన కోరారు. అసాంఘిక కార్యకలాపాలపై పోలీస్ ఉక్కుపాదం మోపుతుందని హెచ్చరించారు.

## కావలి డిఎస్పీ శ్రీధర్‌ను సత్కరించిన వివిధ స్వచ్ఛంద సంస్థలు



**కావలిరూరల్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** కావలి డిఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి.శ్రీధర్‌ను మంగళవారం కావలిలోని వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులను డిఎస్పీ శ్రీధర్ పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షుడు షేక్ ఖాదర్‌బాషా, నిర్వాహకులు మాట్లాడుతూ కావలి, పరిసర ప్రాంతాలలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గిరిజన ప్రాంత ప్రజలకు దాతల సహాయ సహకారాలతో సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు వివిధ విభాగాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రాబోయే రోజులలో మీ సహాయ సహకారాలు కూడా అందించాలని డిఎస్పీ శ్రీధర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కావలి డివిజన్ పియంపి అసోసియేషన్ పి.వి.రమణయ్య, వాయిస్ ఆఫ్ ముస్లిం మైనార్టీస్ అధ్యక్షులు మొగల్ సలీంబేగ్, రత్నమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ యం.వి.ప్రసాదరావు, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగపట్నం సురేంద్ర, విశ్రాంత ఉపతహశీల్దార్ మొగల్ సిరాజ్‌బేగ్, ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ దామా మధుసూదనరావు, జాగో సేవా సంస్థ షేక్ జమీర్, బ్రైటు హెల్ప్ ఎన్.రమేష్, గంటశాల రామచంద్రయ్య, లోక్‌సత్తా మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురజాడ 162వ జయంతి వేడుకలు



**మర్రిపాడు, సెప్టెంబర్24ప్రభాతవార్త:** మండలంలోని మర్రిపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గురజాడ అప్పారావు 162వ జయంతి వేడుకలను ఐద్వా సంఘ నాయకులు గౌరవరం శ్యామలమ్మ ఆధ్వర్యంలో నిర్వహజంచారు. ఈసందర్భంగా డాక్టర్ గోపినాథ్ గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా డాక్టర్ గురజాడ అప్పారావ్ గురించి కొనియాడారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకులు ఖాసింబి, హాస్పిటల్ సిబ్బంది కొండారెడ్డి, జగన్మోహన్, తిరుపతమ్మ, ఫార్మాసిస్ట్ ఆరుళ్, నర్సులు, హైస్కూల్ ఉపాధ్యాయులు హిమబిందు, అపర్ణ, ప్రసన్న, శ్రీలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు , సెప్టెంబర్ 24ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## స్పార్క్‌సిటీ అక్రమాలపై లోకాయుక్త విచారణ



**ఆత్మకూరు, సెప్టెంబర్24ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని స్పార్క్‌సిటీలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి లే అవుట్ వేసి ఉన్నారని లోకాయుక్తకు ఫిర్యాదు వెళ్ళింది. ఈ నేపథ్యంలో లోకాయుక్త జడ్జ్ ఆదేశాల మేరకు మంగళవారం లోకాయుక్త విజిలెన్స్ సభ్యులు స్థానిక అధికారులతో కలసి విచారణ జరిపారు. ఈసందర్భంగా విలేకర్లతో వారు మాట్లాడుతూ స్పార్క్‌సి టీలో స్థానిక ఇరిగేషన్ చెరువుకు సంబంధించిన కలుజు ప్రాంతాన్ని ఆక్రమించి కట్టడాలు నిర్మించారని, దీని మూలంగా ఇటీవల విజయవాడలో జరిగిన బుడమేరువాగు ప్రమాదం వలేఈ ప్రాంతంలో కూడా ప్రమాదం పొంచి ఉందని ఆత్మకూరు పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు లక్కు ప్రసాద్‌రెడ్డి లోకాయుక్త కోర్టులో పిటిషన్ వేశారన్నారు. లోకాయుక్త జడ్జ్ ఆదేశాల మేరకు తాను, ఆత్మకూరు ఇరిగేషన్ ఇఇ ఆర్.వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ , సర్వే బృందంతో స్పార్క్‌సిటీ లే అవుట్‌ను పరిశీలించామన్నారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించి 2-16ఎకరాలు , ప్రభుత్వ అనాదీనానికి సంబంధించి 32సెంట్లు ఆక్రమణలకు గురైందని గుర్తించామన్నారు. ఈసమాచారాన్ని లోకాయుక్త జడ్జ్‌కి నివేదికను అందజేస్తామని వారు తెలిపారు.

## బీసీ కాలనీలో జనసేన వైద్య శిబిరం



**మనుబోలు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** మనుబోలు పంచాయతీ కోదండరామపురం బీసీ కాలనీలో మంగళవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈనెల 15వ తేదీ ఆదివారం సాయంత్రం బీసీ కాలనీలో గణేష్ నిమజ్జన ఊరేగింపులో భాగంగా బాణసంచా పేలుళ్లలో టపాసులు పేలి సుమారు 22మంది గాయపడ్డారు. ఈ పేలుల్ల దాటికి చెవులు దద్దరిల్లి పోయాయి. అనేక మంది చెవులు కర్ణబేరిలు దెబ్బతిన్నాయి. ఈ ప్రయత్నంలో బాధితులకు అండగా నిలిచేందుకు జనసేన పార్టీ నెల్లూరుకు చెందిన ఈఎన్‌టీ స్పెషలిస్టు డాక్టర్ చంద్రశేఖర్ సమక్షంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ పేలుళ్ల బాంబు శబ్దాలకు చెవులు గాయపడ్డ సుమారు 42 మందికి ఎండోస్కోపితో పరీక్షలు నిర్వహించారు. పలువురు బాధితుల చెవులను పరీక్షించి మీడియాతో మాట్లాడారు. చాలా మందికి కర్ణబేరీలు దెబ్బతిన్నాయని చెప్పారు. వీళ్లల్లో కొందరికి సర్జరీ చేయాలని తెలిపారు. అలాగే జనసేన ఇన్‌ఛార్జి బి.సురేష్ నాయుడు మాట్లాడుతూ పేలుళ్ల ఘటన జరగడం దురదృష్టకరమని ఆ సమయంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు గాయపడ్డ వారిని ఆసుపత్రికి తీసుకెళ్లడం, వారికి ప్రథమ చికిత్స చేయించడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. జనసేన పార్టీబాధితుల కోసం ఈక్యాంపును ఏర్పాటు చేసిందని చెప్పారు. పార్టీ అధ్యక్షులు పెనుబాక ప్రసాద్ మాట్లాడుతూ వైద్య శిబిరం నిర్వహించడంలో కృషి చేసిన జనసేన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ క్యాంపును తహశీల్దార్ సీహెచ్ సుబ్బయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు తహశీల్దార్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అన్నదాతలతో కలసి అరక పట్టిన : ఎమ్మెల్యే ప్రశాంతమ్మ



**కొడవలూరు సెప్టంబరు 24 ప్రభాతవార్త:** వరి పండించడంలో కోవూరు ప్రాంతరైటులు సిద్ధహస్తులు... సేంద్రియ వ్యవసాయంపై మొగ్గు చూపండి... పొలం పిలుస్తోంది. కార్యక్రమంలో భాగస్వాములై హరిత విప్లవానికి నాందివ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు పాటించండి. వ్యవసాయ రంగంలో ఆధునిక సాగు పద్ధతులపై అన్నదాతలకు అవగాహన కోసమే " ప్రభుత్వం పొలం పిలుస్తుంది" కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి. కొడవలూరు మండలం, రామన్నపాలెం పంచాయితీ నందు మంగళవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "పొలం పిలుస్తుంది" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా రైతులతో కలసి అరక పట్టి సొలం దున్నారు. అంతేకాక దుక్కిలో విత్తనాలు చల్లారు. అనంతరం సాధికారిక సంఘం ఆధ్వర్యంలో సేంద్రియ వ్యవసాయానికి సంబంధించిన డెమోను ఆసక్తిగా తిలకించారు. సేంద్రియ పద్దతిలో వ్యవసాయ విధానం సస్యరక్షణ సంబంధించే వివిధ కష్యాయాలకు వాటి ఉపయోగించు తీరును అడిగి మరి తెలుసుకున్నారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ వారంలో రెండు రోజులు అనగా మంగళ మరియు బుధవారాలల్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారులు గ్రామాలను సందర్శిస్తారని వారి సూచనలు, సలహాలను పాటించాలని కోరారు. స్వాతంత్రానికి పూర్వం నుంచే ఏడాదికి రెండు పంటలు కోవూరు నియోజకవర్గ రైతులు వరి పండించడంలో సిద్ధహస్తులని పేర్కొన్నారు. అప్పట్లో కోవూరు డెల్టా ప్రాంతరైతాంగం వరి పంట ఎక్కువగా పండిస్తున్న కారణంగా "వరిని నెల్లి అని పిలిచే తమిళలు ద్వారా ఈ జిల్లాకు నెల్లూరు " అని పేరు వచ్చిందని చారిత్రిక వాదనని వివరించారు. రైతున్నల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. వ్యవసాయ పనిముట్ల కొనుగోలుపై ప్రభుత్వం ఇచ్చే సబ్సీడీలు గురించి అధికారుల ద్వారా వివరాలు తెలుసుకొని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ జెడి సత్యవతి, ఎడి సుజాత, తహసీల్దారు స్ఫూర్తిరెడ్డి, ఎంపిడీవో సుబ్రహ్మణ్యం, వ్యవసాయ శాస్త్రవేత్తలు : ఓబయ్య, పరమేశ్వరం టీడీపీ మండల ఇన్‌చార్జి శ్రీహరిరెడ్డి, మండలాధ్యక్షుడు అమరేంద్రరెడ్డి, ఉపచర్పంచ్ దేగా దయాకర్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, మందిపాటి ప్రవీణ్‌కుమార్, దువ్వూరు విజయ్‌కుమార్, కోదూరు సుదకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేలుజాతి పశు ఉత్పత్తిపై పాడి రైతుల్లో అవగాహన పెంచాలి



**కోవూరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని కోవూరు , విడవ లూ రు మండలాలకు సంబం ధించిన పశు సంవర్ధక శాఖ వైద్యులు, పశు సహాయకులు వారి వారి పరిధిలో పాడి రైతుల్లో మేలుజాతి పశు ఉత్పత్తిపై మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాల సమావేశ మందిరంలో మంగళవారం రెండు మండలాలకు సంబంధించిన పశు వైద్యులు, పశు సహాయకులు, గోపాలమిత్రలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు సంబంధించి పశువుల్లో కృత్రిమ గర్భోత్పత్తిపై అవగాహన కల్పించి సెక్స్‌డ్ సార్టెడ్ సెమన్‌ను వారు ఉపయోగించుకునేలా దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా ప్రస్తుత సీజన్‌లో వచ్చే వాధ్యలపై పాడిరైతుల్లో అవగాహన కల్పించేలా చూడాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ద్వారా పశు సంవర్ధక శాఖ నుంచి వచ్చే వివిధ పథకాలపై పాడి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమీక్షలో పశువైద్యులు డాక్టర్ ప్రీతి సాల్మన్, డాక్టర్ షబానా, డాక్టర్ వాణి శంకర్, ఎల్ఎఎస్ సజ్జాద్ అహ్మద్, తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ శాఖ సలహాలు సూచనలు రైతులు పాటించాలి



**కోవూరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** రానున్న రబీ సీజన్‌కు సంబంధించి వరి సాగు చేసే రైతులు వ్యవసాయ శాఖ ఇచ్చే సలహాలు, సూచనలు తప్పక పాటించాలని నెల్లూరు జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు మారుతీదేవి తెలిపారు. కోవూరు మండలం వేగూరు గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు ప్రస్తుత సీజన్‌లో చేపట్టే వివిధ కార్యక్రమాలపై వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ, మత్స్యశాఖల నుంచి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు సేంద్రియ ఎరువుల వాడకంపై ప్రత్యేక దృష్టి పెట్టి తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసుకోవాలన్నారు. సేంద్రియ ఎరువులను పొలంలో కుప్పలు కుప్పలుగా పోసుకోకుండా అదును చూసి పొలంలో కలియదున్నాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. ముఖ్యంగా జీవన ఎరువులైన అజిటోబాక్టర్ , జీవన శిలీంద్రలైన సుడోమోనాస్, ట్రైకోడర్మావిరిడిలపై మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి పలు సూచనలు చేశారు. అనంతరం మత్స్యశాఖ ఫిషరీ అసిస్టెంట్ కోటేశ్వరి వారి శాఖ ద్వారా అమలు చేస్తున్న వివిధ పతకాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎరువుల వాడకం, తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ టి. పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, గ్రామ సర్పంచ్ అమరావతి, పార్టీ సీనియర్ నాయకులు వేగూరు సుబ్బానాయుడు, శ్రీనివాసులు, గ్రామ రెవెన్యూ అధికారి మల్లికార్జున, వీపీఏలు సుభాషిణి, చైతన్య, రైతులు ఉన్నారు. అంతకుముందు పొలం పిలుస్తోంది సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

## అల్లా దయ కోవూరు ప్రజలపై ఉండాలి



**కోవూరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలోని ప్రజలపై అల్లాదయ మెండుగా ఉండాలని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని మసీదులో మంగళవారం మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని మసీదు నిర్వాహకులు భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరమత సహనాన్ని తప్పక కలిగి ఉండాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి జమీర్, జహంగీర్, ఎస్‌కే మసూద్, ఎస్‌కే బాబు, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు పి. అశోక్‌రెడ్డి, జెట్టి మదన్‌రెడ్డి, అశోక్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, తదితరులు ఉన్నారు.

## పౌష్టికాహారం తప్పక తీసుకోవాలి



**ఇనమడుగు( కోవూరు), సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** గర్భవతులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ప్రౌష్టికాహార వారోత్సవాల సందర్భంగా గర్భవతులకు ఐసీడీఎస్ ద్వారా పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భవతులకు, బాలింతలకు ప్రభుత్వం అందించిన కిట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. అదేవిధంగా వారు గ్రామాల్లో లభించే ఆకుకూరలు, గుడ్లు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో, అంగన్‌వాడీ కార్యకంవైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తల్త ఉన్నారు.

## వరద బాధితులకు విద్యార్థుల దాతృత్వం -విద్యార్థుల సేవను కొనియాడిన ఎస్సై ఇంద్రసేనారెడ్డి



**ఉదయగిరి,సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం హోలి ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్,ఉదయగిరి విద్యార్థినీ విద్యార్థులు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు మెనేజ్మెంట్ వారు 1,1000 (ఒక లక్ష పది వేల)రూపాయలు మొత్తము ను ఉదయగిరి సభ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.ఇంద్రసేనారెడ్డిగారి సమక్షంలో పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్ మరియు హెచ్ఎం కరుణకుమారి గారికి అందజేయడం జరిగింది.ఈ మొత్తాన్ని ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్(అపుస్మ) జిల్లా అధ్యక్షులు వారికి అందజేయడం జరుగుతుంది.వారు ఈ విరాళాన్ని సీఎం రిలీఫ్ ఫండ్ కు పంపించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## అభిమానులతో కిక్కిరిసిన కాకాణి నివాసం



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** అభిమానులతో కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాసం కిక్కిరిసింది. మంగళవారం ఉదయం నుండి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన కాకాణి గోవర్ధన్ రెడ్డికి హృదయపూర్వక అభినందనలు తెలియ జేశారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 నియోజకవర్గాలతో పాటు, కందుకూరు నియోజకవర్గంతో కలిపి 11 నియోజకవర్గాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో విజయ ఢంకా మోగించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కాకాణి గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## విజయవాడ వరద బాధితుల సహాయార్థం అమరావతి ఆంగ్ల మాధ్యమం స్కూల్ విరాళం



**పొదలకూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** విజయవాడ వరద బాధితుల సహాయార్థం పొదలకూరు అమరావతి ఆంగ్ల మాధ్యమం పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, మేనేజ్మెంట్ వారు సేకరించిన రూ. 2,41,001 రూపాయిలు విరాళాన్ని సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో పాఠశాల కరస్పాండెంట్ కె. సురేష్, ఉపాధ్యాయులు ఎన్. వెంకటేశ్వర్లు, పివి సురేష్ సర్వేపల్లి నియోజకవర్గ అపుస్మా అధ్యక్షులు ఎం. సుబ్బరాయులుకి అందజేసారు. ఈ నగదును ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వారికి అందజేసారు. ఈ విరాళాన్ని సిఎం రిలీఫ్ ఫండ్‌కు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయిస్తే చర్యలు తప్పవు-ఎస్సై



**ఉదయగిరి,సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:** ఉదయగిరి పట్టణ పరిసర ప్రాంతాల్లో అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయిస్తే చర్యలు తప్పవని ఎస్సైలు కర్నాటి ఇంద్రసేనారెడ్డి,ఏ.శీనయ్య తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్,కావలి డీఎస్పీ పి.శ్రీధర్‌ల ఆదేశాల మేరకు పట్టణంలోని రెండు బాణాసంచా గోడౌన్ లు,విక్రయ కేంద్రాలను,ఫ్యాక్టరీలను తనిఖీలు చేపట్టామ న్నారు .అనంతరం పలు రికార్డులను లైసెన్సులను పరిశీలించారు.ఎవరైనా అనుమతులు లేకుండా బాణాసంచా నిల్వలు ఉంటే సమాచారం ఇవ్వాలన్నారు.ఈ తనిఖీల్లో సిబ్బంది పాల్గొన్నారు.

## పౌష్టికాహారం ప్రయోజనకరం - సిడిపిఒ సునీలత



**అనుమసముద్రంపేట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారం ప్రయోజకరమని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపిఒ పి.సునీలత పేర్కొన్నారు. ఏఎస్‌పేట మండలంలోని చిరమనలో అంగన్‌వాడీ కార్యకర్త పద్మావతి ఆధ్వర్యంలో సూపర్‌వైజర్ విజయలక్ష్మి పర్యవేక్షణలో మంగళవారం పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి సిడిపిఒ సునీలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, చిన్నారులు , మహిళలు సమతుల ఆహారాన్ని తీసుకోవాలన్నారు. పౌష్టికాహారం వలన అనేక ప్రయోజనాలున్నాయన్నారు. ఆహారాన్ని నిర్లక్ష్యంగా చేస్తే రక్తహీనత , ఐరన్ లోపం , కాల్షియం లోపం తదితరులు వస్తాయని అవి రాకుండా చూడాలంటే బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని, ఆకు కూరలు, కూరగాయలు , పప్పుదినుసులు అధిక మోతాదులో ఉండేలా తీసుకోవాలన్నారు. ఆహారాన్ని ఎవరూ నిర్లక్ష్యం చేయరాదన్నారు. ముఖ్యంగా గర్భవతులు తమ కడుపులో బిడ్డకు కాల్షియం, ఐరన్, తగిన మోతాదులో అందేలా చూడాలన్నారు.అదే విధంగా బాలింతలు తమ బిడ్డలకు పాలు ఇవ్వాల్సి ఉన్నందున అధిక మోతాదులో అదనంగా ఆహారాన్ని తీసుకొని బిడ్డలు ఆరోగ్యవంతంగా పెరిగేలా చూడాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పాలు, గుడ్డు, రాగిపిండి, అటుకులు, చిక్కీలు, బెల్లం, ఖర్జూరం తదితరాలను ఆహారంగా తీసుకొని రక్తహీనతను, ఐరన్‌లోపం లేకుండా చూడాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు కావున మంచి ఆహారాన్ని తీసుకొని బిడ్డలకు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని ఆమె కోరారు. కార్యకర్త ప్రదర్శించిన ఆకు కూరలు, తక్కువ ఖర్చుతో తయారు చేసిన వంటకాలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, తల్లులు , చిన్నారులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత



**కోవూరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** పరిసరాల పరిశుభ్రతను ఒక సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ చొరవ తీసుకున్న నాడు స్వచ్ఛ గ్రామాలుగా మారుతాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని బజారు సెంటర్ ప్రాంతంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోడ్లు పరిశుభ్రత కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డస్ట్‌బిన్‌లో వేమాల్సిన చెత్తాచెదారాలు, చెడిపోయిన ఆహార పదార్థాలను వీధుల్లోనూ, కాలువల్లోనూ పడవేయడం ద్వారా పరిసరాలు అపరిశుభ్రంగా మారిపోతున్నాయన్నారు. మన ఇంటిని ఎలా శుభ్రం చేసుకుంటామో అదేవిధంగా మన గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకునే విషయంలో అదే శ్రద్ధ చూపాలన్నారు. రానున్నది వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా తాము తలపెట్టిన క్లీన్ కోవూరు సహకారం అయ్యేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా సహకరించాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు, ఇతర చెత్తా చెదారాలను వేయడం ద్వారా మురుగునీటి కాలువల్లో ప్రవాహానికి ఆటంకం ఏర్పడి మురుగునీరు రోడ్లపై చేరే పరిస్థితి వస్తుందని, దీని పట్ల ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించిన తర్వాత స్థానిక సంస్థలకు వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులతో మెరుగైన పారిశుధ్య నిర్వహణకు తొలి ప్రాధాన్యత ఇస్తూ ప్రతి గ్రామంలో మురుగునీటి కాలువలు, డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసేలా తమవంతు చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా స్థానిక నేతల్లో నాయకులుగా ఎదగాలనుకునే వారు పారిశుధ్యంపై, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరో వస్తారు.. ఏదో చేస్తారని కాకుండా ప్రతి ఒక్కరూ ఇది తమది అనే భావన కలిగినప్పుడే క్లీన్ కోవూరు పూర్తిస్థాయిలో సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా ఆమె బజారు సెంటర్‌లో పలు ప్రాంతాలు పరిశీలించి పారిశుధ్య నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సర్పంచ్, అధికారులు , వార్డు సభ్యులు గ్రామాల్లో తిరిగి ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి గ్రామ సర్పంచ్ వై. విజయ, మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, ఎంపీడీవో శ్రీహరి, లేగుంటపాడు , వేగూరు సర్పంచ్‌లు జెట్టి రాజగోపాల్‌రెడ్డి, అమరావతి, వివిధ పార్టీల నాయకులు ఇంతా మల్లారెడ్డి, గాదిరాజు అశోక్, జెట్టి మదన్‌మోహన్‌రెడ్డి, పి. వెంకటసుబ్బారావు, జి. చక్రవర్తి, అత్తిపల్లి శివప్రసాద్ రెడ్డి, సుబ్బానాయుడు, వెంకటేశ్వర్లు, వెంకటరమణమ్మ, సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, హరికుమార్‌రెడ్డి, జహంగీర్, మసూద్, జమీర్, వి. రాధాకృష్ణ, విజయసాయిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## బాణాసంచా తయారీ కేంద్రాలపై, షాపులపై పోలీస్ అధికారులు దాడులు





**కావలి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ శ్రీకాంత్ ఆదేశాల మేరకు మంగళవారం కావలి డిఎస్పీ పి.శ్రీధర్, 1వ పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ యం.డి.ఫిరోజ్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది బాణాసంచా(టపాసులు) తయారీ కేంద్రాలపై, షాపులపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. తయారీ కేంద్రాలలో, షాపులలో వున్న టపాసుల వివరాల్ని సేకరించారు. చట్టపరిధిలో టపాసులను తయారు చేయాలని నిర్వాహకులను హెచ్చరించారు. తయారీ కేంద్రాల, షాపుల పరిసరాలను కూడా పరిశీలించారు. వన్‌టౌన్, టు టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ ఆకస్మిక దాడులు నిర్వహించారు. డిఎస్పీ పి.శ్రీధర్ పలు సూచనలు అందజేశారు.

## కోవూరు ట్రాన్స్‌కో డీఈగా మధుసూదన్‌రెడ్డి



**కోవూరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** కోవూరు ఏపీఎస్‌పీ డీసీఎల్ పరిధిలో డీఈగా మధుసూదన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ డీఈగా పనిచేస్తున్న సతీష్ బుచ్చికి బదిలీ కాగా.. నెల్లూరు నుంచి బదిలీ అయిన మధుసూదన్‌రెడ్డి కోవూరు ట్రాన్స్‌కో డీఈగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను సబ్ డివిజన్ పరిధిలోని ట్రాన్స్‌కో ఏఈలు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## తోటపల్లి గూడూరు మండల భజన గురువుల ఆత్మీయ సమావేశం



**నెల్లూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త** అఖిల భారత హిందూ మహాసభ పార్టీ తోటపల్లి గూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో మండల భజన గురువుల ఆత్మీయ సమావేశం తోటపల్లి గూడూరు గ్రామంలోని శ్రీ ప్రసన్న కామాక్షి సమేత కరేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సంగం మండలం తిరమనకొండ శ్రీరాజ రాజేశ్వరిదేవి పీఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ రాజ రాజేశ్వరానంద స్వామి వారు విచ్చేసి, భజనగురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆత్మీయ సంభాషణ, ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత హిందూ మహాసభ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలవరపు కార్తికేయ, సర్వేపల్లి అధ్యక్షుడు వంగిపూడి రాధాకృష్ణయ్య, మండల మహిళా అధ్యక్షురాలు ఆలపాక సుధా, భజన గురువులు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## అదాని వరల్డ్ స్కూల్‌లో వైభవంగా గ్రాండ్ పేరెంట్స్ డే




**ముత్తుకూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త** అదాని వరల్డ్ స్కూల్‌లో వైభవంగా గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సిరియాల ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా పాఠశాలలో విద్యా, క్రీడల పరంగానే కాకుండా విద్యార్థులలో నైతిక విలువలు బంధుత్వాలు తెలిపే విధంగా కూడా విద్యా బోధన జరుగుతుందన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు వారి తాత నానమ్మ అమ్మమ్మలకు పాదా పూజలు చేసి వారి ఆశీస్సులు పొందారు. పెద్దల ఆనందం కోసం పిల్లలు ఆటలు పాటలు పాడి నూతన ఉత్తేజాన్ని నింపారు. యూకేజీ విద్యార్థి విక్రమాదిత్య భక్తితో హనుమాన్ చాలీసాను ఆలపించాడు. అలాగే విద్యార్థిని సుభిక్ష పాడిన అమ్మవారి పాటల, ఎల్‌కేజీ పిల్లలు పెద్దలగురించి వారి ఉన్న ప్రేమను మాటల్లో తెలియచేసి అందరిని అలరించారు. నర్సరీ పిల్లలు పద్యాలు గేయాలు శ్లోకాలతో పాటు ప్రాథమిక విద్యార్థులందరు నృత్యాలు ఆకట్టుకున్నాయి. చిన్న వయస్సు నుంచి పెద్దల పట్ల ఆప్యాయత అనురాగాలు ప్రేమలు నైతిక విలువలు పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు చాలా ముఖ్యమైనవి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కో ఆర్డినేటర్ ఉష సునీత, శ్రీవాణి, మౌనిక, పాఠశాల అకాడమిక్ హెడ్ రాబిన్ తదితరులు పాల్గొన్నారు.

## 20 లక్షల ఉపాధి హామీ నిధుల తో సిసి రోడ్లు నిర్మాణం...!



**దుత్తలూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** దుత్తలూరు మండలం ,భైరవరం పంచాయతీ లోని జంగాలపల్లి గ్రామంలో ఉపాధి హామీ నిధులు 20 లక్షల గ్రాండ్ తో సిసి రోడ్ల నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు పాల్గొని అక్కడ ఏర్పాటు చేసిన పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం కాకర్ల సురేష్ గారు మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రతి యొక్క పంచాయతీ లోని గ్రామాలలో సిసి రోడ్లు నిర్మించి,అన్ని సమస్యలను పరిష్కరించి ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుటలో నావంతు కృషి చేస్తానని అన్నారు.పంచాయతీ స్థాయిలో వచ్చిన నిధులను సద్వియినోయగం చేసుకొని గ్రామాల అభివృద్ధి కొరకు పాటుపడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుత్తలూరు మండల తెలుగుదేశం,జనసేన,బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి



**నెల్లూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త–వైద్యం** రాష్ట్రం ప్రభుత్వం నిర్వహిస్తున్న క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్ మల్లి పెంచలయ్య కోరారు. మంగళవారం నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి వీఆర్‌సీ వరకు దపీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన ర్యాలీని పెంచలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధి వచ్చిన తర్వాత నివారణకు మందులు వాడటం కన్నా వ్యాధి రాకుండా ముందుగానే జాగ్రత్త పడటం ఎంతో మేలని అన్నారు. నేత అత్యంత ప్రమాదకర వ్యాధులలో ఒకటైన క్యాన్సర్‌పై ప్రజలకు అవగాహన కల్పించుటకు పీహెచ్‌పీలు కృషి అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహించబోతున్న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని ఆయన సూచించారు. పది రకాల క్యాన్సర్లు మానవులలో మరణానికి కారణమవుతున్నాయని, ప్రధానంగా పిత్తాశయమం, లివర్, లంగ్, మెదడు, నరాలు, ఎముకలు, జీర్ణాశయం, గర్భాశయం క్యాన్సర్‌లు చికిత్సకు లొంగక మరణాలకు దారి తీస్తున్నాయని వీటన్నింటికి కారణం శృతి తప్పిన జీవన శైలి, శ్రమ లేని జీవితాలు, కలుషిత ఆహారం, నీరు, నేల, ఆహార పదార్థాలు క్యాన్సర్లకు కారణం అవుతున్నాయన్నారు. నారాయణ డెంటల్ కాలేజీ హెచ్‌ఓడీ డాక్టర్ నటరాజన్ కన్నన్ మాట్లాడుతూ ప్రమాదకరమైన అలవాట్లు ధూమపానం, మద్యపానం నుండి దూరంగా ఉండాలని, వాతావరణ వాయు, కాలుష్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, భారతదేశంలో అతి పెద్ద క్యాన్సర్ కారకం మధ్య వయస్కుల మరణానికి కారణం పొగాకు వినియోగమని, పొగాకును ఏ విధంగా తీసుకున్న ప్రమాదకరమే అని, అది నోటికి క్యాన్సర్‌కు కారణం అవుతుందన్నారు. జిల్లా యూత్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ శరీరక వ్యాయామం చేయడం, దుర అలవాట్లకు దూరంగా ఉండటం, మంచి పోషక ఆహారం తీసుకోవడం, పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టడం, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం ఆరోగ్యానికి ప్రాథమిక సూత్రాలని అన్నారు. ర్యాలీలో ప్లాస్టిక్ వాడకం మానేద్దాం– క్యాన్సర్ భూతాన్ని తరిమేద్దాం కాలుష్య నివారణే – క్యాన్సర్ నివారణ, మద్యం తాగొద్దు.. క్యాన్సర్ భారిన పడొద్దు అనే నినాదాలతో సాగింది. ఈ కార్యక్రమంలో సుస్మిత, దిలీప్, నర్సింగ్ కాలేజీస్ నారాయణ డెంటల్ స్టూడెంట్స్, పీహెచ్‌పీ గౌరవ అధ్యక్షులు అనుముల జయప్రకాషన, రూడ్స్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ షేక్ రసూల్, విశ్రాంత ఏఎస్ఐ మహబూబ్ భాషా, హాస్పిటల్స్ కోఆర్డినేటర్ కొండాపురం వెంకటేశ్వర్లు, పీహెచ్‌సీ నాయకులు శాఖవరపు వేణు గోపాల్, గోరంట్ల శేషయ్య, నరసాపురం ప్రసాద్, ఉప్పలపాటి రామదాసు, నెల్లూరు సిటీ, డివిజన్ సభ్యులు పాల్గొన్నారు.

## పీహెచ్‌పీల సేవలు అమోఘం



**నెల్లూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త–వైద్యం** ఆధునిక వైద్యంలో పీహెచ్‌పీలు పోటీపడి విధులు నిర్వహిస్తూ ప్రజలకు అమోఘమైన సేవలు అందిస్తున్నారని నారాయణ మెడికల్ గ్రూప్ ఏజీఎం చౌకచర్ల భాస్కర్‌రెడ్డి అన్నారు. మంగళవారం టౌన్ హాల్‌లో జరిగిన గుండె, మానసిక, చెవి, ముక్కు, గొంతు సమస్యలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో మారుమూల ప్రాంతాల్లో కూడా పీఎంపీ సేవలు ఎంతో ప్రశంసనీయమన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్యం, వైద్య సలహాలు అందిస్తున్న పీఎంపీ సభ్యులను ఆయన అభినందించారు. ప్రముఖ సైకాలజిస్టు డాక్టర్ జి.సుజిత ప్రముఖ హార్ట్ స్పెషలిస్టు డి.నాగ భూషణ్‌లు మాట్లాడుతూ స్థానికంగా ఉండే గ్రామీణ వైద్యులు సత్వర వైద్యం అందిస్తూ అత్యున్నతమైన వైద్యానికి ప్రభుత్వ ఆసుపత్రికి, అన్ని వసతులు ఉన్న ఇతర ఆసుపత్రులకి పీఎంపీలు రోగులను పంపిస్తున్నారని ఆయన అన్నారు. తన చిన్నతనంలో తనకు కూడా కావాల్సిన వైద్యం పీఎంపీలు అందజేశారని ఆయన అన్నారు. ప్రముఖ ఈఎన్టీ వైద్యులు డాక్టర్ టి.సుమన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ చెవి, ముక్కు, గొంతు సమస్యలపై అత్యాధునిక వైద్యం అందిస్తానని, పీఎంపీల ద్వారా వచ్చే వారికి అన్ని రకాల రాయితీ కల్పిస్తానని హామీ ఇచ్చారు. డాక్టర్లు వీడియోలు ప్రదర్శించి పీఎంపీలకు అవగాహన కల్పించారు. అనంతరం పీఎంపీ జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్ అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌పీ జిల్లా గౌరవ అధ్యక్షులు అనుముల జయప్రకాష్, డిస్టిక్ యూత్ కోఆర్డినేటర్ డాక్టర్ మహేంద్రరెడ్డి, రూడ్స్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ షేక్ రసూల్, జిల్లా పీహెచ్‌పీ నాయకులు గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, నంద్యాల మాలిని, నరసాపురం ప్రసాద్, ఉప్పలపాటి రామదాసు, నెల్లూరు సిటీ డివిజన్ సభ్యులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు పలు వాకర్స్ అసోసియేషన్ ఆర్థిక సహాయం చెక్‌ను అందజేసిన గిరిధర్ రెడ్డి



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్‌ని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కలెక్టర్ కార్యాలయంలో కలిసి విజయవాడ వరద బాధితులకు అండగా వివేకానంద వాకర్స్ అసోసి యేషన్ వారు 2,95,000 రూపాయిలు, ఏసి సు బ్బారెడ్డి వాకర్స్ అసోసియేషన్ వారు 71616 రూపాయి లు, ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ వారు లక్ష రూపా యిలు స్టీల్ వాకర్స్ అసోసియేషన్ వారు 63666 రూపాయిలు, పలగాటి శ్రీనివాసులు రెడ్డి ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ గవర్నర్ నెల్లూరు 50000 రూపాయిలు మొత్తం 580282 రూపాయిలు చెక్కులను వారి తరపున అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి జలదంకి సుధాకర్, టిడిపి నాయకులు అరవ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ క్రీడాకారునికి కలెక్టర్ అభినందనలు



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త** భూటాన్ దేశంలో సెప్టెంబర్ 12 నుండి 18వ తేది వరకు జరిగిన ఎనిమిదవ సౌత్ ఏషియన్ ఆట్యా పాత్య చాంపియన్‌షిప్ పోటీలో పాల్గొన్న స్థానిక నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాల విద్యార్థిని బిబిఎస్ తుమ్మల పూజిత భారత మహిళా పోటీల్లో పాల్గొని, కీలక పాత్ర పోషించి భారత జట్టుకు ప్రథమ స్థానం బంగారు పతకం అందించి ఆకర్షణీయంగా మారింది. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో క్రీడాకారిని తుమ్మల పూజితకు అభినందించి మున్ముందు మంచిగా రానించి, అనేక అంతర్జాతీయ స్థాయి పోటీలో రాణించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. విజయ జ్యోతి, ఉషా కళ్యాణి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టిడ్కో చైర్మన్‌గా వేములపాటి ఎంపిక హర్షనీయం



**నెల్లూరు,సెప్టెంబరు24 ప్రభాతవార్త–విద్య** రాష్ట్ర టిడ్కో చైర్మన్‌గా తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్ ఎంపిక కావటం హర్షనీయ మని జనసేన పార్టీ నాయకులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో వేములపాటి అజయ్‌కుమార్‌ను దుగ్గిశెట్టి మద్యాధపూర్వకంగా కలుసుకుని శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత అనేక సంవత్సరాలుగా జనసేన పార్టీ కోసం వేములపాటి నిర్విరామంగా కృషిచేశారని,విధేయతకు పట్టం కట్టటం సంతోషదాయకమన్నారు. ఆయనకు టిక్కో చైర్మన్ పదవి రావటానికి కృషిచేసిన తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌కు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్‌లో వేములపాటి మరింత ఉన్నత పదవులు అదిరోహించాలని ఆకాంక్షించారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు మస్తాన్‌వలికి ఘన సత్కారం



**కావలి రూరల్,సెప్టెంబర్ 24,ప్రభాతవార్త :** కావలి పాతవూరు పురపాలక సంఘం ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడుగా , ఎన్‌సిసి ఆఫీసర్ గా విశిష్టసేవలు అందిస్తున్న షేక్ మస్తాన్ వలి సెప్టెంబర్ 5వతేది ఉపాధ్యాయదినోత్స వం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యా యుడిగా ఎంపికైయ్యి ఉత్తమ ఉపాధ్యా యుడిగా పురష్కారం అందుకున్న సందర్భంగా మంగళవారం పాఠశాల మేనేజ్‌మెంట్‌కమీ టీ,ప్రధానోపా ధ్యా యులు,ఉపాధ్యా యులు, విద్యార్థులు షేక్ మస్తాన్‌వలి ని దుశ్శాలువా,పూలమాలలతో ఘనంగా సత్కరించి ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు,స్కూల్ మేనే జ్‌మెంట్ కమిటి చైర్మన్ వెంకటరమణమ్మ,సభ్యులు శ్యాం బాబు ఉపాధ్యాయులు మధుసూధన్, దయాలత,కృష్ణవేణి, రోశయ్య ,శిరీషా,సజాత,సరళకుమారి,ప్రసూన ,సనందిని,రాజేశ్వరి,మనోహర్,రమేష్,లక్ష్మి ప్రసూన,సుజాత,ఎన్‌సిసి సహాయకులు తోకల వెంకటేశ్వర్లు,పూర్వ విద్యార్థి మహేష్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి




**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త** రూరల్ నియోజకవర్గ పరిధిలోని అమంచర్ల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొని పొలం పిలుస్తుంది పోస్టరును ఆవిష్కరించారు. అనంతరం రైతులతో ఆయన మాట్లాడఉతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అన్నదాతలకు అండగా నిలిచేందుకు బృహత్కర కార్యక్రమం ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో గ్రామ స్థాయిలో ప్రతి మంగళవారం, బుధవారం వ్యవసాయ అధికారులు సలహాలు సూచనలు అందిస్తారని తెలిపారు. పంటలకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు సలహాలు సూచనలు అందిస్తారని తెలిపారు. పంటలకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అన్ని రకాలుగా పరిశీలించి రైతులకు వివరిస్తారని తెలిపారు. రైతులు అధిక దిగుబడి సాధించేందుకు రైతులతో మమేకమై వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు సలహాలు అందిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలవాలని ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిందని ప్రతి ఒక్క రైతు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమంచర్ల సర్పంచ్ కందుకూరు రవణమ్మ, దాసరి అశోక్, మురళీధర్, బాబు రావు, రఘురామయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాల్లో రావూస్ విద్యార్థుల ప్రతిభ




**నెల్లూరు,సెప్టెంబరు24 ప్రభాతవార్త–విద్య** మంగళవారం విక్రమసింహపురి యూనివర్శిటీ విడుదల చేసిన డిగ్రీ రెండవ సెమిష్టర్ ఫలితాల్లో నగరంలోని స్థానిక రావూస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి సత్తా చాటారు. బిసిఏ లో వి.వెంకటకళ్యాణి 97శాతం, బికాం కంప్యూటర్స్ లో ఆర్.పూజిత 97శాతం, బిబిఏలో ఎస్‌కే.రూబీనా 96శాతం, బిసిఏ డిఎస్ లో ఎంవిఎస్ కుమార స్వామి 95శాతం, బిఎస్సీ లో బి.సంధ్య 92శాతంతో సత్తా చాటారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు స్థానిక కళాశాలలో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వై.కోటేశ్వరరావు, డైరెక్టర్ వై.శివసంకేత్‌లు పాల్గొని ర్యాంకర్లకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తమ విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో ర్యాంకులు సాధించటంతో పాటూ 99శాతం ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేయటం గర్వకారణమన్నారు. అత్యాధునిక ల్యాబ్స్, అనుభవం కలిగిన సిబ్బంది, నిరంతర పర్యవేక్షణ, తదితర అంశాలతో తమ విద్యాసంస్థల్లో విద్యార్థులు ఉత్తమ విద్యను బోదించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సిఈఓ ఎన్.శివారెడ్డి, ప్రిన్సిపాల్ షరీఫ్, డీన్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపి పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరక్టర్‌గా తాళ్ళ నరసింహస్వామి



**బుచ్చి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన సీనియర్ తెలుగుదేశం నాయకులు తాళ్ల నరసింహస్వామిని ఏపి పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు.ఈవిషయం తెలిసి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అయనను అభినందించారు.ఈ సందర్భంగా తాళ్ళ నరసింహస్వామి మాట్లాడుతు తనకు ఇంతటి బాధ్యతలు అప్పగించిన ముఖ్య మంత్ర చంద్రబాబునాయుడుకి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## అబ్దుల్ అజీజ్‌కు రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ పదవి కేటాయింపు పట్ల హర్షం వ్యక్తం చేసిన రఫీ



**కందుకూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త** పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నేనున్నాను అంటూ ముందుకు వచ్చి నెల్లూరు జిల్లా అధ్యక్ష పదవిని చేతబట్టి పార్టీని అట్టడుగు స్థాయి నుండి ఘనమైన మెజార్టీతో ఎక్కువ స్థానాలు గెలిచే వరకు కష్టపడి తీసుకెళ్లిన ఘనత అబ్దుల్ అజీజ్ అన్న గారిది. ఎన్నికల సమయంలో తన అవకాశాలను కూడా త్యాగం చేసి నెల్లూరు జిల్లాలో పార్టీకి ఇంతటి ఘన విజయాన్ని సాధించి పెట్టిన మా అన్న అబ్దుల్ అజీజ్‌కి రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ పదవి ఇచ్చి సత్కరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ ధన్యవాదాలు తెలియజేశారు.

## పదవి బాధ్యతలు చేపట్టిన సునీల్, అశోక్‌లు





**నెల్లూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త – వైద్యం** నెల్లూరు నగరంలోని రామ్మూర్తి నగర్‌లో ఉన్న సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పదవి బాధ్యతలను మంగళవారం ఎన్.సునీల్ కుమార్, ఏకే నగర్ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్‌ఇంజనీర్‌గా బాధ్యతలను ఏ.అశోక్‌లు స్వీకరించారు.

## పిఎం సూర్యఘర్ ముఫ్తి బిజిలి యోజన పథకం అమలుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త** ప్రభుత్వ సబ్సిడీతో గృహాలకు ఇంటి పై కప్పు మీద సోలార్ రూఫ్ ఆఫ్ నెలకొల్పుటకు పిఎం సూర్యఘర్ ముఫ్తి బిజిలీ యోజన కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్‌లో పిఎం సూర్యఘర్ ముఫ్తి బిజిలి యోజన పథకం అమలుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ చైర్మన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిఎం సూర్యఘర్ ముఫ్తి బిజిలి యోజన పథకం గృహ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు సంబంధిత అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు వెబ్ సైట్‌లో రిజిస్టర్ చేసుకుని ప్రభుత్వ రాయితీ ద్వారా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. గృహ వినియోగదారులకు ప్రభుత్వం సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్ సామర్థ్యం ఒక కిలోవాటుకు నెలకు 120 యూనిట్ల చొప్పున వినియోగదారునికి ఏడాదికి ఎనిమిది వేల రూపాయిలు, రెండు కిలో వాట్లకు నెలకు 240 యూనిట్స్ చొప్పున వినియోగదారులకు ఏడాదికి రూ. 20,000, మూడు కిలో వాట్లకు నెలకు 360 యూనిట్లు చొప్పున వినియోగదారునికి ఏడాదికి 32,400 ఆదా అవుతుందని తెలిపారు. కిలో వాట్ కింద 30000 , రెండు కిలో వాట్స్ కింద 60000, మూడు కిలో వాట్‌కు 78 వేలు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తున్నామన్నారు. సోలార్ రూఫ్ టాప్ గురించి వినియోగదారునికి అందరికీ తెలిసేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా ప్రజలు, వివిధ శాఖల ఉద్యోగులు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో ప్రభుత్వ కార్యాలయాలు భవనాల మీద సోలార్ రూఫ్ టాప్ నెలకొల్పు అంశాలపై చర్చించారు. పథకం అమలును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు 1232 అప్లికేష్లు సబ్మిట్ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం పిఎం సూర్య ఘర్ ముఫ్తి బిజిలి యోజన పథకం పాంప్లెట్లను కలెక్టర్, జడ్పి చైర్మన్ ఆవిష్కరించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా వినియోగదారులు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై విద్యుత్ శాఖ వారు ఏర్పాటు చేసిన పోస్టర్స్‌ను, పాంప్లెట్లను జిల్లా కలెక్టర్, జడ్పి చైర్మన్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు జడ్పి చైర్మన్ ఏ. అరుణమ్మ, జెడ్పి సిఈవో కన్నమ నాయుడు, ఏపి ఎస్పిడిసిఎల్ ఎస్ఈ వి. విజయన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.